—: శబ్దార్థదీపిక :—
(తెనుఁగు పాకెట్ డిక్షనరీ)
652 పుటలు — వెల రు 4-0-0.
ఇది నానార్థములు, పర్యాయపదములు వ్యుత్పత్యర్థములు. ప్రకృతి వికృతులు మొదలగు వివరణముల సహా 15000 పదములకు మించిన తెనుఁగునిఘంటువు.
న్యాయములు & జాతీయములు
226 పుటలు — వెల రు 1-8-0.
విద్వాన్ మునునూరి వెంకటశాస్త్రి & సన్సు, వీరభద్రపురం. రాజమండ్రి.

ఆంధ్రపత్రిక

317304

మదరాసు రేసులు
1948—49
జనవరి మీటింగు
29-1-1949 శనివారము

The Andhra Patrika, Madras. } Regd. No. M 1118 Vol. 35 No. 295 FRIDAY 28th JANUARY 1949 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

కాశ్మీరునుండి కొండజాతుల నిర్గమనం

పరిస్థితులు విషమిస్తే తిరిగి వస్తామనినాయకునిబెదిరింపు

సైనిక అగ్రస్థావరాలమార్పువిషయమై ఉభయసైనిక ప్రతినిధులచర్చలు

రావల్పిండి, జనవరి 26: పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రము నుండి కాశ్మీర్‌లో ప్రవేశించిన కొండజాతివారిని స్వగృహములకు తరలిపోవలసిందిగా నచ్చచెప్పడం అయినది; అని అధికారరీత్యా నేడిక్కడ ప్రకటింపబడెను.

నిన్న కాశ్మీర్ నుండికొన్ని వేలమంది కొండజాతివారు రావల్పిండి మీదుగా సరిహద్దు రాష్ట్రమునకు తిరిగివెళ్లిరి. కాశ్మీర్‌నుండి నిష్క్రమించుచున్న కొండజాతి ముఠాలలో ఇది మొదటిది.

యుద్ధవిరమణ ఒడంబడికను అమలు జరుపువిషయములో పాకిస్తాన్‌కుగల చిత్తశుద్ధికి నిదర్శనముగా ఈచర్య తీసుకొనడం అయినదని పాకిస్థాన్ సైనిక కార్యాలయం ప్రకటించెను.

ఉత్తరోత్తరా పరిస్థితి ఏమైనా అపసవ్యంగా పరిణమించినట్లయితే, తాము మళ్ళీ ఇక్కడికి నిముషాలమీద వచ్చివాలుతామనీ, తుదకు చివరకు కబురు పెట్టవలసిన అవసరంకూడా లేదనీ, ఒక కొండజాతి నాయకుడు ఒక పాకిస్తాన్ సైనికోద్యోగికి చెప్పెను.

స్లైచికైట్ జరుపుటకుముందు కొండజాతివారు స్వగృహాలకు తిరిగిపోవుట అవసరమని పాకిస్తాన్ మరీమరీ నొక్కివక్కాణించుట చేత తాము వారిమాటను తోసివేయలేక పోతిమని అతడు అనెను. (ఏ. ఐ. పి.)

అగ్రస్థావరముల సవరింపు

ఉభయపక్ష సేనానుల సమావేశం

జమ్ము, జనవరి 26: జమ్ములోని భారతీయ సైన్యములకు నాయకుడు అయిన మేజర్ జనరల్ అత్మసింగ్ మీర్పూర్ రోడ్డుమీద ఖాన్పూర్‌కు దక్షిణంగా 8 మైళ్ళ దూరంలో పాకిస్తాన్ సైనికాధికారి అయిన బ్రిగేడియర్ షేర్ ఖాన్‌తో ఒక శిబిరంలో సమావేశమై, జమ్ములో ఉభయ

5 వ పేజీ చూడుడు

రైతులకు రు. 50 లక్షలు రెమిషన్

పంటలు పాడైనందున రైతులకు రు 50 లక్షలవరకూ రెమిషన్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో ఏర్పాటు చేయుచున్న దని తెలియుచున్నది.

విశాఖపట్నం నౌకానిర్మాణశాలను కొనివేయుటకు ప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, జనవరి 26: విశాఖపట్టణంలోని సింధియా నౌకానిర్మాణశాలను, ఆకర్మాగారం సంపాదించే లాభాలను పరిగణించే పద్ధతిమీద కొనుటకై సంప్రదింపులు ప్రారంభించుటకు భారతప్రభుత్వం అంగీకరించినదని నేను తెలియజేస్తున్నాను. తమ నౌకానిర్మాణశాలను ప్రభుత్వానికి అమ్మివేయు విషయమై ఈ మధ్య సింధియాకంపెనీ ప్రభుత్వమునకు ఒక ప్రతిపాదన చేసినట్లు తెలుస్తున్నది. ఈ కంపెనీ ఇంతవరకూ ఈ నిర్మాణశాలపై 5 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టినదనీ, తాము పెట్టిన సొమ్ము చెల్లిస్తే ప్రభుత్వానికి దానిని స్వాధీనపరచుటకు సిద్ధంగా ఉన్నదనీ తెలుస్తున్నది.

వెంటనే రాయబారాలు ప్రారంభించడానికిచైనాప్రధానిసన్నాహాలు

యుద్ధాపరాధులందర్నీ పట్టి ఇవ్వాలని ఉత్తర షాన్సీ కమ్యూనిస్టు నాయకుని హెచ్చరిక

నాన్కింగ్, జనవరి 27: ప్రస్తుతం చైనా జాతీయప్రభుత్వము, కమ్యూనిస్టు అధికారుల జాయింటు పరిపాలనలో ఉంటున్న పీకింగ్ నగరంలోకి నేడు కమ్యూనిస్టు సేనలు విజయప్రవేశము జరుపుదురని తెలియుచున్నది. పూర్వం చైనా రాజధానియైన ఈ పీకింగ్ నగరం పూర్తిగ తమవశమైనగాని సంధి సంప్రతింపులు ప్రారంభింపమని ప్రధానిసన్‌పూ సంధి ప్రతిపాదనలకు కమ్యూనిస్టు రేడియో సమాధానమిచ్చినది.

జనరలిస్సిమో చాంగ్ కై షేక్‌తో సహా కమ్యూనిస్టులు యుద్ధనేరస్థులని ప్రకటించిన వారినందరిని ప్రభుత్వం బైదు చేయాలని ఉత్తరషాన్సీ రేడియో ప్రకటించినది. ఆ ప్రాంతమునందలి ఒక కమ్యూనిస్టు ప్రతినిధి ఈ ప్రకటనచేసెను.

ప్రభుత్వం పన్నుచున్న సైనిక వ్యూహాన్ని కప్పిపుచ్చడానికి జనరలిస్సిమో చాంగ్ కైషేక్ ఈ సంధి నాటకం ఆడుతున్నాడు. అంకారా, పదవినుండి వైతొలగినప్పటికి తాత్కాలిక అధ్యక్షుడు లీసుంగ్ జెన్‌తో సహకరిస్తున్నాడు. ఈ కమ్యూనిస్టు ప్రతినిధి ఆరోపించుచున్నాడు. మూడు మాసాల్లో ఒక లక్ష సైన్యమును తరూరు చేయడానికి అవసరమైన వ్యవధిని సంపాదించడానికై "ఈ శాంతివినాదముల"ను వీరు అరువు పుచ్చుకున్నారని కూడ ఇతడు ప్రకటించెను.

అంతర్విరోధాలు సమసిపోవలెననీ ప్రజలుకోరే కోరికలను మన్నించవలసినదని సైనీస్ ప్రభుత్వము నిన్న కమ్యూనిస్టులకు విజ్ఞప్తి చేసినది.

ప్రభుత్వశాంతి ప్రతిపాదనలకు కమ్యూనిస్టులిచ్చిన అనుకూల సమాధానమునకు తిరిగి సమాధానమిచ్చుచు "కమ్యూనిస్టులు కేవలం లొంగుబాటు చేయుటకు, తగువాత విరోధాల కొనసాగించుటకు చూచుచున్నారు!" యని ప్రభుత్వము ప్రశ్నించినది.

శాంతి ప్రయత్నాలకు అడ్డంవచ్చేవారిని సైనీస్ ప్రధాని డా॥ సన్‌ఫో నేతి మంత్రివర్గ సమావేశంలో త్రోసి రాజన్నాడు. కమ్యూనిస్టులతో సంప్రదింపులకై బయలుదేరిన శాంతిదూతలకు కొంపోవుటకై నాన్కింగ్ విమానాశ్రయంలో అతడొక విమానము సిద్ధముగా ఉంచెను.

శాంతి చర్చలను ప్రారంభించుటకు ముందు నాన్కింగ్‌ను పట్టుకోవలెనని కమ్యూనిస్టు లూహింపుచున్నట్లు నాన్కింగ్ అధికారులు తలచుచున్నారు. నేతి మంత్రివర్గ సమావేశంలో కొమింటాంగ్ తీవ్రమితవాదులు శాంతిచర్చల ప్రయత్నములను నిరసించవలసినదని డా॥ సన్‌ఫోను ఒత్తిడిచేసిరి. కాని మంత్రివర్గమంతా ప్రధానినే సమర్థించి, కమ్యూనిస్టు త్వరలో తమ ప్రతినిధులను నియమింపవలెనని, చర్చాస్థలమును నిర్దేశింపవలెనని ప్రకటించిరి.

(5-వ పేజీ చూడుడు)

"పాలస్తీనా ఆరబ్బులను బలపరిస్తే ఘోరప్రమాదం తప్పదు"

ఇజ్రాయిల్ స్వాతంత్ర్యసంపాదనకు భారతదేశం సహాయపడాలని నెహ్రూకు లాస్కీ సూచన

లండను, జనవరి 27: గతరాత్రి లండనులోని భారతీయులు 19 వ సంస్మరణ దినోత్సవము జరిపిన సందర్భములో ప్రఖ్యాత బ్రిటిషు ఆర్థిక వేత్తయు, కార్మికపక్ష నాయకుడును, యూదు జాతికి చెందినవాడును అయిన ప్రొ॥ హెరాల్డ్ లాస్కీ, యూదు జాతిని ఆదుకొనవలసినదని భారత ప్రధాని నెహ్రూకు విజ్ఞాపన చేయుచు, వెనుక బ్రిటిషుమిత్రుల సహాయము ఇండియా పొందిన విధముగా ఇప్పుడు ఇండియా ఇజ్రాయిలు స్వాతంత్ర్యము కొరకు సహకరించవలెననియు, ఇండియా పాలస్తీనాలోని అరబ్బులను బలపరచినచో ముప్పు సంభవించుననియు, అరబ్బులు పాలస్తీనా ప్రాంతమును అభివృద్ధి చేయజాలరనియు, భారతీయులకు కార్యభారమును ప్రకటించుట కిదియే తరుణమనీ నెహ్రూకు ఇండియా హైకమిషనరగు కృష్ణా తెలియజేయుచున్నాననియు చెప్పెను.

ప్రొ॥ లాస్కీ ఇండియాను ప్రశంసించుచు, స్వాతంత్ర్యము పొందుచుండే ఒక ఖండమున కంపక నాయకత్వము సంపాదించుకొన్న దేశము ఇండియా కాక మరి దొకటి లేదనియు, ఆసియా ప్రజలకు నెహ్రూ వహించిన నాయకత్వము మహాత్మా గాంధీ నాయకత్వముతో దాదాపు తులతూగుననియు చెప్పెను.

డా॥ దాదూ ప్రసంగము

ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ దాదూ మాట్లాడుచు, 1920 లో కాంగ్రెసు తంత్ర ప్రకటించిన స్వాతంత్ర్యము భారతీయులకు చేకూరెనని బుద్ధిగల భారతీయు డెవడును భావించబోడనియు, భారతీయులలో భీతి కలిగించి వారు దక్షిణాఫ్రికాను వదలి పారిపోవునట్లు చేసి మలాను ప్రభుత్వము వారి ఆటలు సాగించుటకే జులూ జాతివారు భారతీయులపై ఈసికొల్ప బడినదనియు, దక్షిణాఫ్రికా పౌరులై, ఆ దేశమునకు నివాసులు అన్ని జాతులవారికిని స్వాతంత్ర్యము లభించుట కొరకు పోరాడుచున్న భారతీయులు ఆ దేశమును ఎన్నటికిని విడిచిపోరనియు తెలిపెను.

పాలస్తీనా విషయంలో బ్రిటన్ విధానంపై చర్చిల్ తీవ్రవిమర్శ

అరబ్ రాజ్యాల విధానం సబబుగనే ఉన్నదని బెవిన్ సమర్థన

లండన్, జనవరి 26: విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్ పాలస్తీనా విధానమును నేడు కామన్సుసభవారు 283-193 వోట్లచే ఆమోదించిరి. బ్రిటిషు విదేశాంగ విధానములో పాలస్తీనాసమస్య అత్యంత ముఖ్యమైనది. ఈ ముఖ్యవిషయముపై ప్రభుత్వమువారు అత్యంతోపద్రవకరమగు వోటు నెదుర్కొనవలసివచ్చెను. ఇట్టి వోటింగులో 60 లేబర్ సభ్యులు వోటుచేయ మానిరని విశ్వసింపబడుచున్నది.

కామన్వెల్తురాజ్యాల సంబంధాలు

ఆసియాసభవల్ల వృద్ధి అయినవని ఇవాట్ వ్యాఖ్య

కాన్బెరా, జనవరి 26: "న్యూఢిల్లీలో జరిగిన అఖిలఆసియామహాసభ ఇండియా పాకిస్తాన్, సిలన్, న్యూజీలాండ్ ఆస్ట్రేలియా, అగు ఈఅయిదుఅధిని వేశరాజ్యాల మధ్య సహకారసద్భావవ్యాప్తులను పెంపొందించుననుటలో సంశయములేదు." అని ఆస్ట్రేలియావిదేశాంగమంత్రిడా॥ హెర్బర్టు ఇవాట్ నేడిక్కడ ఉద్ఘాటించెను.

ఈమహాసభ ఫలితముగా ప్రాగ్దక్షిణ ప్రజల యోగక్షేమములు భద్రత అభివృద్ధి చెందగలవని నానమ్మకము. బ్రిటన్ అమెరికాలలోని ప్రముఖ పత్రికలన్నియు ఈ అభిప్రాయముతో ఏకీభవించుచున్నవి.

"సూత్రదృష్ట్యా మహాసభ కావించిన నిర్ణయములు భద్రతామండలి ధోరణికి అనుగుణంగా ఉన్నవని చెప్పవచ్చును."

ఎర్నెస్టు బెవిన్‌వంటి ప్రముఖుని ప్రభుత్వమునుండి తొలగించు ఉద్దేశ్యముతో పాలస్తీనా వ్యవహారముపై వోటు గైకొనవలెనని ప్రతిపక్ష వర్గమువారు పట్టుబట్టిరని క్లెమెంటు ఆట్లీ తన అనుచరులవైపు తిరిగి చెప్పెను.

ఎర్నెస్టు బెవిన్ తన విభాగమును సమర్థించుకొనుచు కామన్వెల్తు దేశములనుండి ప్రగెబ్సుసంధిలో చేరియున్న మిత్రులనుండి సమూధానములు వచ్చువరకు బ్రిటను ఇస్రేలును గుర్తింపదని చెప్పెను.

క్లెమెంట్ ఆట్లీ చర్చను పరిసమాప్తము చేయుచు త్వరపడి ఇస్రేలును గుర్తించుట అనుచితముగా నుండెడిదనిరి. ఇస్రేలును గుర్తించు సిద్ధాంతము చాలా కాలము క్రిందటనే అంగీకరింపబడెననీ, ఎప్పుడు గుర్తించవలెనను విషయము యితరులతో ఆలోచించి చేయవలెనని ఆయన చెప్పెను. యుద్ధసమాప్తి సమయమున చర్చిలు ఒక పాలస్తీనావిధానమును నిర్వచించి యుండవచ్చునని, కాని అతడట్లు చేయలేదని అట్లీగారనిరి. అమెరికాతో కలిసి పనిచేయు ప్రభుత్వము యత్నించుచుండెననీ, దురదృష్టవశమున అమెరికన్ల అభిప్రాయము మరియొక విధముగా నుండెనని బ్రిటిషువారు సంశయగ్రస్తులైరనుట న్యాయముకాదని ఆయన చెప్పెను. సైనికచర్య గైకొనుటతప్పని తాము అరబ్బీ రాజ్యములకు అనేకసార్లు తెలిపిరనీ, వారు సైనికచర్య గైకొనుటలేదు తప్పిదముకాదనీ, చెప్పిరి. యుద్ధవిరామమును. ఉభయులు అమలు చేయునట్లు తాము సర్వ ప్రయత్నములు చేసిరనీ, కాని ఉభయపక్షములలోను తీవ్రవారు లున్నారనిరి. పరిశీలనకై విమానములను పంపుటను ఆట్లీగారు సమర్థించిరి. ఇట్టి పరిశీలన లేకపోవుటవల్ల కలుగు ఉపద్రవములను వివరించిరి. బెవిన్ యూదులను ద్వేషించువాడు కాదనీ, ఆయనకు అనేక యూదుమిత్రు లుండిరని చెప్పిరి. ఈ విషయమును వోటుకు దెచ్చుట కాన్సర్వేటివ్ పార్టీ ఎన్నికల ఎత్తని, కాన్సర్వేటివ్‌పార్టికి విజయము చేకూర్చు ఆశతో ఆయన యిట్లు చేసెనని అట్లీగారనిరి. ఈ విరామ తీర్మానముపై వోటు ప్రభుత్వముపై విశ్వాసము చెల్పువోటనిరి.

బెవిన్ ఉపన్యాసం

మధ్య ప్రాచ్యంలో బ్రిటనుకు కొన్ని ధార్మిక విధులు, హక్కులు, శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యతలు ఉన్నవని, ఈ విధులను నెరవేర్చుటే బ్రిటిష్ ప్రభుత్వపు నైతికరియని బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టుబెవిన్ నేడు కామన్సుసభలో పాలస్తీనా, మధ్య

(5-వ పేజీ చూడుడు)

ట్రూమన్ ప్రణాళికననుసరించి భారతదేశానికి అమెరికా సహాయం

ప్రభుత్వకార్యదర్శి డీన్ అకిసన్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 26: అధ్యక్షుడు ట్రూమన్ గత వారం ప్రకటించిన ప్రపంచ అభివృద్ధి కార్యక్రమం కింద, ఇండియాకు కూడా సహాయం లభించగలదని అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఆచిసన్ నేడొక పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించెను. డీన్ ఆచిసన్ ఇండియాను ఒక్కదానినే ప్రత్యేకంగా పేర్కొనెను.

ఈ కార్యక్రమం కిందకు వచ్చే దేశాలన్నిటినీ పేరు పేరునా పేర్కొనుట తన ఉద్దేశం కాదనీ, ఈ విధంగా నచ్చుకు ఒక జాబితా ఇచ్చినట్లయితే, జాబితాలో లేని దేశాలకు అమెరికా సహాయం చేయగోరుట లేదని లేని పోని దురభిప్రాయం ఒకటి ఏర్పడ వచ్చుననీ అమెరికా పెట్టుబడి, అమెరికా సాంకేతిక నైపుణ్యము, ఈ దేశము ఆదేశము అనక ప్రపంచంలో వెనుక బడియున్న వివిధ ప్రాంతములకు యథాశక్తిగా లభింప జేయరలెనని తాము ఉద్దేశ పడుచున్నామనీ డీన్ ఆచిసన్ విస్పష్టపరచెను.

అధ్యక్షుడు ట్రూమన్ దూరప్రాచ్యము ప్రాగ్దక్షిణ ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండములను దృష్టిలో ఉంచుకొని ఈ అభివృద్ధి కార్యక్రమమును నిర్వచించెనని స్టేట్ కార్యదర్శి చెప్పెను. ఇండియాను గూర్చి ప్రశ్నించగా, ఆచిసన్ ఇట్లనెను:—ప్రపంచ అభివృద్ధి కార్యక్రమం క్రింద అమెరికా చేయ దలపెట్టిన సహాయం ఇండియా వంటి దేశాలకు ఎక్కువ ఉపయోగకారిగా ఉండగలదు." "చైనా యెడ అమెరికా అవలంబించుచున్న విదేశాంగ విధానం మారలేదు" అని కూడా అతడు చెప్పెను.

చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం నెలకొన్నయెడల అమెరికా విధానం లోమార్పు వస్తుందా అన్న ప్రశ్నకు ఆచిసన్ సమాధాన మివ్వనిరాకరించెను.

"అమెరికాపై దురాక్రమణ జరిగే యెడల అప్రతిహతమైన బలప్రయోగంతో దానిని రూపు మాపడం అవుతుందని ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికద్వారా ముందుగా ఖరారుచేయవలెనని అమెరికా కోరుచున్నది. ఒడంబడికలో పాల్గొంటున్న ఏ దేశంమీద దండయాత్ర జరిగినా మిగతా దేశాలన్నీ కలిసి దానిని ఆదుకొనుటకు కంకణ బద్ధమై ఉన్నవని ఈ ఒడంబడిక నిరూపించు చున్నది."

4-వ టెస్టు క్రికెటు

చెన్నపట్నం, జనవరి 27: జట్టు ఇండియా భారతీయ క్రికెటు జట్లమధ్య నాల్గవ టెస్టు పోటీ యీరోజు ఉదయం 11 గంటలకు యం. సి. సి. ఆవరణలో ప్రారంభమయ్యెను. జట్టు ఇండియా జట్టు నాయకుడు టాస్‌ను గెలిచి సరిగా 11 గంటలకు బ్యాట్ చేయగోర్, వికెట్లనూ 1-వ ఇన్నింగ్సు ప్రారంభింప పంపిరి.

మధ్యాహ్నం 2-45 గ. లకు వీరు పుచూ 183 పరుగులొనర్చిరి.

భారతదేశానికి కాశ్మీర్ ద్రోహంచేయదు

షేక్ అబ్దుల్లా హామీ

బొంబాయి, జనవరి 26: కాశ్మీర్ కేసరి షేక్ అబ్దుల్లా, భారత జాతీయ సంస్మరణ దినోత్సవ సందర్భమున నేటిసాయంకాలం యిక్కడ ఒక బహిరంగసభలో ఉపన్యసించుచూ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు కన్నతల్లియైన కాశ్మీరం, భారతదేశానికి ద్రోహం చేయదని హామీయిచ్చెను 1947 అక్టోబరులో దుండగీళ్లతో పోరాడుటకు కాశ్మీరు ప్రజలను ఏమంత శక్తి ప్రేరేపించినదో, అదే, ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు ముందు జరుగబోయే జనవాక్యనిర్ధారణలో, కాశ్మీరును, భారతయూనియనులో చేర్చుటకు కాశ్మీర్ ప్రజలను ప్రోత్సహించగలదని అబ్దుల్లా అనెను.

కాశ్మీర్ ప్రజలలో రాజకీయపరిజ్ఞానం కావలసినంతగా ఉన్నదని, మతము ప్రవాహస్థలో నున్నదను నినాదములు విని మోసపోలేరని, జనవాక్య నిర్ధారణ కార్యక్రమం ప్రారంభం కానాలనే యీ నినాదములు పాకిస్థాన్ రాజకీయవేత్తలు ప్రారంభించవచ్చునని షేక్ అబ్దుల్లా తెలిపెను.

"ఒక్కటి రుద్ధ సిద్ధాంతముపై జరిగే యుద్ధమే మేము పాకిస్థాన్‌పై సాగించుచున్న యుద్ధం. ఆర్థిక సౌభాగ్యమును సాధించుకొనుటకు సాగించుచున్న యుద్ధము. ఈ యుద్ధమును ప్రజాసామాన్యముయొక్క శ్రేయస్సుకొరకు నేవ చేయువారే గెలువగలరు. గాని, ఇస్లాం, హిందు, మతతత్వవాదులు గాదు.

భారతప్రజలు, ఆత్మసంశోధన, ఆత్మవిమర్శ, కావించుకొనవలెను. స్వల్ప సంఖ్యామాత్రమైన విదేశీయులపారతంత్ర్యములో 40 కోట్ల భారతీయులను పడవేసి ఉంచిన, దౌర్బల్యములను నిర్మూలించుకొనవలెను. స్వాతంత్ర్యమును సంపాదించుకొనుటకంటె, సంపాదించుకొనిన స్వాతంత్ర్యమును, కట్టుదిట్టం చేసుకొనుటే కష్టతరమైనపని.

ఇప్పుడు అనుకొనుచున్నట్లు, మేము హిందువులము, మేము ముస్లిములము అనిగాక, అందరియెడ, ప్రేమ, అభిమానము, సోదరతత్వము, పెంపొందించుకొనవలెనని, తలంచుట ప్రారంభించిననాడే వాస్తవికమైన స్వాతంత్ర్యమును మనము సంపాదించుకొన్నవారమవుతాము. అని అబ్దుల్లా హెచ్చరించెను అబ్దుల్లా ఉపన్యసించిన సభకు, యస్. కె సొమిటల్ అధ్యక్షత వహించెను. కె. యం మున్షీ, శంకర్‌రావ్ దేవ్ గారలు కూడా ఉపన్యసించిరి.

అగ్నిప్రమాదం

ఢిల్లీ, జనవరి 26: ఢిల్లీ సివిలు సప్లయిఆఫీసులో గతరాత్రి అగ్నిప్రమాదముసంభవించెను. అందుచే కొన్నిరికార్డులు తగులబడెను.

భారత లక్ష్మీ బ్యాంక్ లిమిటెడ్,
రిజిస్టర్డు ఆఫీసు: మచిలీపట్నం. — సెంట్రల్ ఆఫీసు: మద్రాసు.
(షెడ్యూల్డు బ్యాంకు)
వ్యవస్థాపకులు: డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య.
బ్రాంచీలు: బెజవాడ. బొబ్బిలి. కాకినాడ, గుడివాడ. గూడూరు, గవర్నరుపేట (బెజవాడ) కావలి, మచిలీపట్నం, నరసాపూర్, నూజివీడు, రామారావుపేట (కాకినాడ) రాజోలు. 15. ఏ, ఆర్మీనియన్ వీధి. మద్రాసు 1.
సేవింగ్ డిపాజిట్లు ఇవ్వడం సాలుకు 2½ నుండి 3½% వరకు వడ్డీతో అంగీకరింపబడుచున్నవి.
మూ 3 సం॥ల క్యాష్ సర్టిఫికెట్లు ప్రత్యేక విశేషము.
ప్రతి రకము బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును. నేరుగా గాని వ్రాసి గాని మా బ్రాంచీలలో చేరిసుండి వ్రాసి వివరములు తెలిసికొనవచ్చును.
రాజా ఆఫ్ బొబ్బిలి, చైర్మన్, బోర్డు ఆఫ్ డైరెక్టర్సు. | వి. వి. రత్నం, మేనేజింగ్ డైరెక్టరు

A TOWER OF STRENGTH

స్టర్లింగ్ జనరల్

నిరంతరాభివృద్ధి గాంచుచున్న ప్రజా విశ్వాసమునకు తార్కాణము.

1949 లో చేసిన కీలు వ్యాపారము [illegible]

సం॥		పూర్తిచేసిన జీవిత వ్యాపారము
1945	....	రు. 18,04,044
1946	....	రు. 46,10,621
1947	....	రు. 56,40,600
1948	....	రు. 85,46,533

స్టర్లింగ్ జనరల్ ఇన్స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(హెడ్ ఆఫీసు: న్యూ ఢిల్లీ). [illegible]

కంట్రోలింగ్ ఆఫీసు:

10, లింగిచెట్టివీధి, ఎ. టి. మదరాసు.

RSP 241

దిగువ నవోట్ల బ్రాంచీలు కలవు.

బెంగళూరు — కొచ్చిన్ — కోయంబ్టూరు — కొలంబో — కుంభకోణము

గుంటూరు — మద్రాసు — మంగళూరు — విజయవాడ.

త్రియటి జోస్తి

నాణ్యమైన సిస్టులు తయారుచేయువారు క్రీంలూ, పంటమిఠాయిలు, బిస్కెట్ పండ్ల లోపల, నక్షత్రాకారపైనవి. పెప్పర్ మింట్లు, బిళ్లలు మొదలైనవి.

MORTON

C. & E. MORTON (INDIA) LTD.

8, ROYAL EXCHANGE PLACE, CALCUTTA

డిస్ట్రిబ్యూటర్లు&ఏజంట్లు: మద్రాసు రాష్ట్రము, హైదరాబాదు, మైసూరు, కొచ్చిన్, తిరువాన్కూరు, నర్సు సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాసు) లిమిటెడ్, 80 శంభుదాస్ వీధి, మదరాసు.

ది ఇండియన్ బ్యాంకు లిమిటెడ్.

మదరాసు.

అనుమతిపొందిన మూలధనము	...	రు. 1,00,00,000
చందావేసిన మూలధనము	...	రు. 72,00,000
పిలువబడి చెల్లించబడిన మూలధనము		రు. 53,00,000
రిజర్వుఫండ్	...	రు. 62,00,000

మా హెడ్ ఆఫీసులోను, మద్రాస్ రాష్ట్రములోని బ్రాంచీలలోను మూడు మొదలు ఆరుమాసాలవరకు రు. 10,000/-కు అంతకుపై మొత్తములకు ఈ క్రింద పడ్డీరేట్లకు ఇప్పుడు సీజన్ డిపాజిట్లు తీసుకొనబడును.

3 మాసాలకు సం॥కు 2¼% చొప్పున

4,5 మాసాలకు సం॥కు 2½% చొప్పున

6 మాసాలకు సం॥కు 2¾% చొప్పున

అట్టి డిపాజిట్లు 1949 సం॥రం సెప్టెంబరు 30 తేది తర్వాతి నిలువయుంచబడవు.

(బోర్డువారి అనుమతిని)

యస్. గోపాలఅయ్యర్.

సెక్రటరీ.

దీనినేకోరుదు...

పందెములొడ్డుట నిషేధించు చట్టము

చర్చలేకుండా కౌన్సిల్ ఆమోదం

మదరాసు, జనవరి 27: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నేడు సాయంకాలం 4.30 గంటలకు ప్రతికూలపక్ష నాయకులు డా॥ జాన్ గారు బస్సుసమ్మెను ఖండించుచూ ప్రతిపాదించిన విరామతీర్మానముపై చర్చజరిగింది.

డా॥ జాన్ గారు సమ్మె జరుగుటతో బాటు ప్రయాణీకులను రాళ్ళతో కొట్టినారని చెప్పుచూ, కార్మికుల చర్యను నిరసించిరి.

అయితే సమ్మె కారణాలను విమర్శించుట లేదనిరి. వారి వేతనములు, ఇతర సౌకర్యములు మొదలైనవానిని గురించి ఇబ్బందులున్నచో వానిని తీర్చుకొనుటకు వేరువిధానముండగా సమ్మెచేయుట న్యాయమైనదిగాదని చెప్పిరి. కార్మికులు సమ్మె చేయుటకుబదులు ప్రభుత్వమునకు తమ ఇబ్బందులను గురించి నివేదించవచ్చును.

అభిప్రాయం కలిగియుండలేదనుట సరికాదు. నిర్ణయముచేసినాక మంత్రులందరిది ఒకటే అభిప్రాయమనిరి. చట్టము ఆమోదించబడినాక, వెంటనే తేదీ నిర్ణయించి ప్రకటింతుమనిరి. ఈ చట్టంవల్ల వ్యక్తుల స్వాతంత్ర్యం అరికట్టుటలేదు. సంఘ క్షేమంకొరకు చేస్తున్నామనిరి. బెట్టింగు (పందెములొడ్డుట) మాత్రమే నిషేధింపదలచితిమనియు, అదియే యీ రాష్ట్రమునందు పందెములకు సంబంధించినంతవరకే ననిరి. చట్టము క్లాజువారీగా పూర్తిగ అంగీకరించబడెను.

స్థానికసంస్థల చట్టం

గౌ॥ కె. చంద్రమౌళిగారు, స్థానిక సంస్థల చట్ట సవరణబిల్లు అసెంబ్లీలో ఆమోదింపబడినట్లు యీసభలో అంగీకరింప ప్రతిపాదించిరి. స్థానికసంస్థల సభ్యులు ప్రమాణం గైకొన్నపుడు రాజుగారికి వారి వారసులకు భక్తి ప్రకటించుటకు బదులు, మాతృదేశానికి, ప్రభుత్వానికి భక్తి ప్రకటించునట్లుగా, ప్రాత చట్టమును మార్చదలచితిమనిరి. చర్చ లేకుండనే సభవారు అంగీకరించిరి.

గౌ॥ కె. మాధవమీనన్‌గారు, వాణిజ్య పంటల మార్కెటింగు చట్టంలో ప్రత్తి, వేరుశనగ మున్నగువాటితోబాటు, యితర వులనుగూడ చేర్చుటకు ప్రభుత్వంవారికి అధికారమిచ్చుచు ఒక సవరణచట్టమును, ప్రతిపాదించిరి. ఉల్లగడ్డలు ఆహారవస్తువులు గనుక, వాటిని వాణిజ్యపంటలుగ చేర్చరాదని ఆర్. సూర్యనారాయణగారు ఆక్షేపించిరి. ప్రొడెక్టు (అనగా తయారుచేసే వస్తువు) వాణిజ్య పంటగ (ప్రకృతి సహజమగు పంటగ) యీ చట్టంలో నెట్లు నిర్వచించేరు. చట్టం ప్రకటించినతరువాత ప్రజలు వ్యాపారస్తుల అభిప్రాయం తెలుసుకోలేదు. కనుక ఆహార పదార్థాలను కొబ్బరి ఉల్లగడ్డలను వర్తకపు సరుకుగ నిర్ణయించి ప్రజల కందకుండా ప్రియం చేయరాదనిరి.

డా॥ వి. కె. జానుగారు చట్టమును ఎదిరించుచు, ప్రభుత్వంవారి అధికారం క్రిందకి మరికొన్ని పంటలను చేర్చుచున్నారనిరి. ఉల్లగడ్డ కొబ్బరి అమ్ముటకు గూడా యికముందు జిల్లా కలక్టరులవద్ద లైసెన్సు కోరుట అన్యాయం. వాటికేగాదు యిముందే వస్తువులకైనా యీ చట్టం వర్తించునట్లు చేయవచ్చు. వెదురులతో చేసే కుర్చీలకు గూడ దీన్ని వర్తింప జేయవచ్చును. ఇది వ్యాపారస్తులకు చాల ప్రతిబంధకమగును. కనుక అంగీకరింప దగదనిరి.

మాధవమీనన్‌గారు బదులు చెప్పుచు, ఉల్లగడ్డ నీలగిరిలో వ్యాపార పంటగనే పండిస్తున్నారు కాని అంతా అలవటివారు తినుటకేగాదనిరి. పండించేవారే కోరినందున వాటిని చేరుస్తున్నామనిరి. వేరుశనగ వాణిజ్య పంటగ వెంచిన, అది ఆహారపు పంటగనే ఎంచుచున్నామనిరి. మార్కెటు కమిటీలు నియమించి లైసెన్సులల్లో పచ్చి ద్రవ్యం గిడ్డంగులు కట్టుట కుపయోగిస్తున్నారేగాని, దానివల్ల లాభం పొందుట లేదని జానుగారు తెలుసుకోవాలనిరి. పంటదారులే మధ్య వారు లాభాలు పొందకుండ, మంచిధర తమకే లభించుటకై కోరినందున, యీ చట్టం చేయబడినదని, తెలిపిరి. పెట్టం పంటకాదు, పంటనుండి తయారయే వస్తువు. అట్లే కొబ్బరి కూడ "ప్రొడక్టు" అనిపించుకుంటుంది కాని పంటకాదు. అందుచే చట్టంలో అట్లు చేర్చనబడిన దనిరి.

అత్యావశ్యక వస్తువుల కంట్రోలు చట్టము ననుసరించి చేసిన ప్రకటనలు ఫోర్టు సెంటు జార్జి గజిటులోనే గాక, జిల్లా గజిటులో ప్రకటించినా సక్రమమునట్లు కంట్రోలు చట్టసవరణల్లో డా॥ రాజుగారు ప్రతిపాదించగ అంగీకరించబడెను.

వ్యవసాయదారుల ఋణభారాల నివారణ చట్టము వారి ఋణాలకేగాక, వారి భర్తల బాకీలకుగూడ వర్తించునట్లు 1948 చట్టము సవరించునట్లు గౌ॥ మాధవమీనన్‌గారు ప్రతిపాదించగ చర్చ లేకుండ అంగీకరించబడెను.

సభ రేపు మధ్యాహ్నం 3 గం. వరకు వాయిదా వేయబడినది.

బస్సు కార్మికుల సమ్మె పట్ల నిరసన

కౌన్సిల్‌లో విరామతీర్మానం

చెన్నపట్నం, జనవరి 26: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నేడు సాయంకాలం 4.30 గంటలకు ప్రతికూలపక్ష నాయకులు డా॥ జాన్ గారు బస్సుసమ్మెను ఖండించుచూ ప్రతిపాదించిన విరామతీర్మానముపై చర్చజరిగింది.

డా॥ జాన్ గారు సమ్మె జరుగుటతో బాటు ప్రయాణీకులను రాళ్ళతో కొట్టినారని చెప్పుచూ, కార్మికుల చర్యను నిరసించిరి.

అయితే సమ్మె కారణాలను విమర్శించుట లేదనిరి. వారి వేతనములు, ఇతర సౌకర్యములు మొదలైనవానిని గురించి ఇబ్బందులున్నచో వానిని తీర్చుకొనుటకు వేరువిధానముండగా సమ్మెచేయుట న్యాయమైనదిగాదని చెప్పిరి. కార్మికులు సమ్మె చేయుటకుబదులు ప్రభుత్వమునకు తమ ఇబ్బందులను గురించి నివేదించవచ్చును.

అభిప్రాయం కలిగియుండలేదనుట సరికాదు. నిర్ణయముచేసినాక మంత్రులందరిది ఒకటే అభిప్రాయమనిరి. చట్టము ఆమోదించబడినాక, వెంటనే తేదీ నిర్ణయించి ప్రకటింతుమనిరి. ఈ చట్టంవల్ల వ్యక్తుల స్వాతంత్ర్యం అరికట్టుటలేదు. సంఘ క్షేమంకొరకు చేస్తున్నామనిరి. బెట్టింగు (పందెములొడ్డుట) మాత్రమే నిషేధింపదలచితిమనియు, అదియే యీ రాష్ట్రమునందు పందెములకు సంబంధించినంతవరకే ననిరి. చట్టము క్లాజువారీగా పూర్తిగ అంగీకరించబడెను.

స్థానికసంస్థల చట్టం

గౌ॥ కె. చంద్రమౌళిగారు, స్థానిక సంస్థల చట్ట సవరణబిల్లు అసెంబ్లీలో ఆమోదింపబడినట్లు యీసభలో అంగీకరింప ప్రతిపాదించిరి. స్థానికసంస్థల సభ్యులు ప్రమాణం గైకొన్నపుడు రాజుగారికి వారి వారసులకు భక్తి ప్రకటించుటకు బదులు, మాతృదేశానికి, ప్రభుత్వానికి భక్తి ప్రకటించునట్లుగా, ప్రాత చట్టమును మార్చదలచితిమనిరి. చర్చ లేకుండనే సభవారు అంగీకరించిరి.

గౌ॥ కె. మాధవమీనన్‌గారు, వాణిజ్య పంటల మార్కెటింగు చట్టంలో ప్రత్తి, వేరుశనగ మున్నగువాటితోబాటు, యితర వులనుగూడ చేర్చుటకు ప్రభుత్వంవారికి అధికారమిచ్చుచు ఒక సవరణచట్టమును, ప్రతిపాదించిరి. ఉల్లగడ్డలు ఆహారవస్తువులు గనుక, వాటిని వాణిజ్యపంటలుగ చేర్చరాదని ఆర్. సూర్యనారాయణగారు ఆక్షేపించిరి. ప్రొడెక్టు (అనగా తయారుచేసే వస్తువు) వాణిజ్య పంటగ (ప్రకృతి సహజమగు పంటగ) యీ చట్టంలో నెట్లు నిర్వచించేరు. చట్టం ప్రకటించినతరువాత ప్రజలు వ్యాపారస్తుల అభిప్రాయం తెలుసుకోలేదు. కనుక ఆహార పదార్థాలను కొబ్బరి ఉల్లగడ్డలను వర్తకపు సరుకుగ నిర్ణయించి ప్రజల కందకుండా ప్రియం చేయరాదనిరి.

డా॥ వి. కె. జానుగారు చట్టమును ఎదిరించుచు, ప్రభుత్వంవారి అధికారం క్రిందకి మరికొన్ని పంటలను చేర్చుచున్నారనిరి. ఉల్లగడ్డ కొబ్బరి అమ్ముటకు గూడా యికముందు జిల్లా కలక్టరులవద్ద లైసెన్సు కోరుట అన్యాయం. వాటికేగాదు యిముందే వస్తువులకైనా యీ చట్టం వర్తించునట్లు చేయవచ్చు. వెదురులతో చేసే కుర్చీలకు గూడ దీన్ని వర్తింప జేయవచ్చును. ఇది వ్యాపారస్తులకు చాల ప్రతిబంధకమగును. కనుక అంగీకరింప దగదనిరి.

మాధవమీనన్‌గారు బదులు చెప్పుచు, ఉల్లగడ్డ నీలగిరిలో వ్యాపార పంటగనే పండిస్తున్నారు కాని అంతా అలవటివారు తినుటకేగాదనిరి. పండించేవారే కోరినందున వాటిని చేరుస్తున్నామనిరి. వేరుశనగ వాణిజ్య పంటగ వెంచిన, అది ఆహారపు పంటగనే ఎంచుచున్నామనిరి. మార్కెటు కమిటీలు నియమించి లైసెన్సులల్లో పచ్చి ద్రవ్యం గిడ్డంగులు కట్టుట కుపయోగిస్తున్నారేగాని, దానివల్ల లాభం పొందుట లేదని జానుగారు తెలుసుకోవాలనిరి. పంటదారులే మధ్య వారు లాభాలు పొందకుండ, మంచిధర తమకే లభించుటకై కోరినందున, యీ చట్టం చేయబడినదని, తెలిపిరి. పెట్టం పంటకాదు, పంటనుండి తయారయే వస్తువు. అట్లే కొబ్బరి కూడ "ప్రొడక్టు" అనిపించుకుంటుంది కాని పంటకాదు. అందుచే చట్టంలో అట్లు చేర్చనబడిన దనిరి.

అత్యావశ్యక వస్తువుల కంట్రోలు చట్టము ననుసరించి చేసిన ప్రకటనలు ఫోర్టు సెంటు జార్జి గజిటులోనే గాక, జిల్లా గజిటులో ప్రకటించినా సక్రమమునట్లు కంట్రోలు చట్టసవరణల్లో డా॥ రాజుగారు ప్రతిపాదించగ అంగీకరించబడెను.

వ్యవసాయదారుల ఋణభారాల నివారణ చట్టము వారి ఋణాలకేగాక, వారి భర్తల బాకీలకుగూడ వర్తించునట్లు 1948 చట్టము సవరించునట్లు గౌ॥ మాధవమీనన్‌గారు ప్రతిపాదించగ చర్చ లేకుండ అంగీకరించబడెను.

సభ రేపు మధ్యాహ్నం 3 గం. వరకు వాయిదా వేయబడినది.

పందెములొడ్డుట నిషేధించు చట్టము

చర్చలేకుండా కౌన్సిల్ ఆమోదం

మదరాసు, జనవరి 27: మద్రాసు కౌన్సిలు నిన్న మధ్యాహ్నము సమావేశమయినపుడు మదరాసు సుగ్రహ పందెముల నివారణ చట్టము, వ్యాపార పంటల మార్కెటింగు చట్టము, వ్యవసాయదారుల ఋణముల చట్టసవరణ బిల్లు అసెంబ్లీ ఆమోదించిన రీతిని అంగీకరించబడెను.

గుర్రపు పందెముల బిల్లు

సుగ్రహ పందెముల యావరణయందు పందెములొడ్డుటను, పత్రికలలో పందెముల వార్తలను ప్రకటించుటను నిషేధించుచు, గేమింగు చట్టసవరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదింపబడిన రీతిని, యీ సభవారు ఆమోదించుమని గౌ॥ ఎం. భక్తవత్సలంగారు ప్రతిపాదించిరి. జూదములు కొద్ది మంది అలవాటు చేసుకున్నా వారిని వారించుట ప్రభుత్వంవారి విధి కనుక యీ చట్టం చేయవలసి వచ్చిందనిరి. అది చెడుగని అందరు అంగీకరించినదే ననిరి. వెంటనే చేసులు నిషేధించుటకు కొన్ని యిబ్బందు లున్నవనియు, ఏ తేదీనుండి యీ చట్టం అమలు జరుగునో, తేదీ ప్రకటించబడును. జూదమంటి పందెములు లేకుండా సుగ్రహపందెములు జరిపించుటకు ప్రభుత్వంవారు యిష్టపడుచున్నారు. బెట్టింగు లేకుండా సుగ్రహపందెములు జరుగ వీలు లేదన్నచో, పందెములుగూడ ఆపు చేయుచుమనిరి.

ఆర్. సూర్యనారాయణగారు, గేమింగు అనుమాట నిర్వచనమే ప్రభుత్వం వారు యీ చట్టంలో మార్చి వేయుచున్నారనిరి. సుగ్రహపందెములనుతొలగించదలచినచో పూర్తిగా నిషేధించాలి గాని, వాటిని కొనసాగించి పందెముల నొడ్డుటను నిషేధించ యత్నించుట భావ్యం కాదనిరి. డ. కనకరాలో ఎనుబోతుల పందెములు జరుగును. వాటిపైగూడ పందెము లొడ్డుదురు. అట్టివి నిషేధించుట కష్టం. ఈచట్టం అంగీకరించినచో ఎనుబోతు పందెములు గూడ నిషేధించబడగలవు. గిండీరేసు కోర్సులో 2 వ ఎంక్లోజరు మూసి వేయుట మంచిదనిరి. అందు పేదవారు చాలమంది నష్టపోవుచున్నారనిరి. సి. ఎస్. ముత్తురంగ మదల్యారు చట్టమును బలపరచి, యిప్పటికే ఆలస్యమయిందనిరి. మంత్రులంతా ఒకే అభిప్రాయంతో లేకపోయిన యిది ఆలస్యమయిందనిరి. రేసుక్లబు వారు మూసివేయుటకు కోరిన ఏడాది వ్యవధి గడిచినందున, వారింకను మూసివేయకుండుటచే వాటిని, నిషేధించుట మంచిదనిరి.

డా॥ జానుగారు, ముత్తురంగ మదల్యారుగారు మంత్రులే యీ విషయమున ఏకాభిప్రాయముతో లేరని చెప్పిన నమ్మ వలసిందేనిరి. ప్రభుత్వంవారికి సాలుకి రు. 25, లక్షలు నష్టమగునని మంత్రిగారు తెలిపిరి. కనుక త్యాగం చేస్తున్నారనే చెప్పవచ్చు. కాని వారు సాలు మొత్తంపై గావించిన చట్టాలన్ని చూచిన, లాభంవచ్చేవి చాలాయున్నవి. రేసులతో బాటు, క్రికెటు, ఫుటుబాలు ఆటలు, బొగ్గాగుటకూడ నిషేధిస్తారేమో? చట్టముల ద్వారా బలవంతాన ప్రజలను పవిత్రవంతులను చేయలేము. ఇట్టి చట్టాలవల్ల పోలీసు వారికి పనిఎక్కువయి లంచగొండితనం ఎక్కువగును. ప్రచారం చేసి ప్రజలను మార్చాలి. రేపు పెండ్లికాని మగ ఆడపిల్లలు కలిసి ప్రేమించు కోరాదని యీ ప్రభుత్వంవారు శాసనం చేస్తారేమో నని పిస్తున్నది. ప్రజాభిప్రాయం పూర్తిగా సుగ్రహపందెములకు ప్రతికూలంగా నుండని తానును నమ్మజాలననిరి. ఆదికిముందు పత్రికలపై నిషేధం ఎందుకనిరి.

అ. ల. ఫరూక్‌గారు, జాను, సూర్యనారాయణగార్లతో ఏకీభవించలేనని చెప్పి చట్టాన్ని బలపరచిరి.

డా॥ రాజుగారు, తానొక సారి సుగ్రహపందెములకు ఆహ్వానింపబడి, మనుష్యుల వినోదానికై ఆ సుగ్రహములు హింసింపబడుటకు కడు విచారగ్రస్తుడనై మరలితి ననియును, పందెములు మానిపించి, అశేక జీవరాశి ఆస్తులు పోకుండ కాపాడదల చితిమనియు చెప్పిరి.

మ. ఇబ్రహీంగారును చట్టమును బలపరచిరి. రేసుగుర్రాలకు ప్రజలు వాడే గుర్రాలకు ఎట్టి సంబంధంలేదు కనుక, పందెములవల్ల గుర్రముల సంపర్కం వృద్ధిఅగుటను సరికాదనిరి. పైరాష్ట్రాల పందెముల వార్తలుగూడ పత్రికలలో ప్రకటించరాదని నిషేధించాలనిరి.

గౌ॥ ఎం. భక్తవత్సలంగారు, డా॥ జానుగారి వాదమును ఆక్షేపించి నమసరంలేదనియు, వారి వాదములు అతిశయోక్తులే ఖండించిరనియు తెలిపిరి. సుగ్రహపందెములు యిపుడు జగుగుచున్నవి గనుక, వెంటనే యీ చట్టాన్ని అమలుజరిపినచో రేసుక్లబువారికి నష్టం వచ్చు [illegible] క, వేరొకతేదీ ప్రకటించి అమలు జరిపెదమనిరి. మంత్రులు యీ విషయమై ఏకాభిప్రాయం కలిగియుండలేదనుట సరికాదు. నిర్ణయముచేసినాక మంత్రులందరిది ఒకటే అభిప్రాయమనిరి. చట్టము ఆమోదించబడినాక, వెంటనే తేదీ నిర్ణయించి ప్రకటింతుమనిరి. ఈ చట్టంవల్ల వ్యక్తుల స్వాతంత్ర్యం అరికట్టుటలేదు. సంఘ క్షేమంకొరకు చేస్తున్నామనిరి. బెట్టింగు (పందెములొడ్డుట) మాత్రమే నిషేధింపదలచితిమనియు, అదియే యీ రాష్ట్రమునందు పందెములకు సంబంధించినంతవరకే ననిరి. చట్టము క్లాజువారీగా పూర్తిగ అంగీకరించబడెను.

స్థానికసంస్థల చట్టం

గౌ॥ కె. చంద్రమౌళిగారు, స్థానిక సంస్థల చట్ట సవరణబిల్లు అసెంబ్లీలో ఆమోదింపబడినట్లు యీసభలో అంగీకరింప ప్రతిపాదించిరి. స్థానికసంస్థల సభ్యులు ప్రమాణం గైకొన్నపుడు రాజుగారికి వారి వారసులకు భక్తి ప్రకటించుటకు బదులు, మాతృదేశానికి, ప్రభుత్వానికి భక్తి ప్రకటించునట్లుగా, ప్రాత చట్టమును మార్చదలచితిమనిరి. చర్చ లేకుండనే సభవారు అంగీకరించిరి.

గౌ॥ కె. మాధవమీనన్‌గారు, వాణిజ్య పంటల మార్కెటింగు చట్టంలో ప్రత్తి, వేరుశనగ మున్నగువాటితోబాటు, యితర వులనుగూడ చేర్చుటకు ప్రభుత్వంవారికి అధికారమిచ్చుచు ఒక సవరణచట్టమును, ప్రతిపాదించిరి. ఉల్లగడ్డలు ఆహారవస్తువులు గనుక, వాటిని వాణిజ్యపంటలుగ చేర్చరాదని ఆర్. సూర్యనారాయణగారు ఆక్షేపించిరి. ప్రొడెక్టు (అనగా తయారుచేసే వస్తువు) వాణిజ్య పంటగ (ప్రకృతి సహజమగు పంటగ) యీ చట్టంలో నెట్లు నిర్వచించేరు. చట్టం ప్రకటించినతరువాత ప్రజలు వ్యాపారస్తుల అభిప్రాయం తెలుసుకోలేదు. కనుక ఆహార పదార్థాలను కొబ్బరి ఉల్లగడ్డలను వర్తకపు సరుకుగ నిర్ణయించి ప్రజల కందకుండా ప్రియం చేయరాదనిరి.

డా॥ వి. కె. జానుగారు చట్టమును ఎదిరించుచు, ప్రభుత్వంవారి అధికారం క్రిందకి మరికొన్ని పంటలను చేర్చుచున్నారనిరి. ఉల్లగడ్డ కొబ్బరి అమ్ముటకు గూడా యికముందు జిల్లా కలక్టరులవద్ద లైసెన్సు కోరుట అన్యాయం. వాటికేగాదు యిముందే వస్తువులకైనా యీ చట్టం వర్తించునట్లు చేయవచ్చు. వెదురులతో చేసే కుర్చీలకు గూడ దీన్ని వర్తింప జేయవచ్చును. ఇది వ్యాపారస్తులకు చాల ప్రతిబంధకమగును. కనుక అంగీకరింప దగదనిరి.

మాధవమీనన్‌గారు బదులు చెప్పుచు, ఉల్లగడ్డ నీలగిరిలో వ్యాపార పంటగనే పండిస్తున్నారు కాని అంతా అలవటివారు తినుటకేగాదనిరి. పండించేవారే కోరినందున వాటిని చేరుస్తున్నామనిరి. వేరుశనగ వాణిజ్య పంటగ వెంచిన, అది ఆహారపు పంటగనే ఎంచుచున్నామనిరి. మార్కెటు కమిటీలు నియమించి లైసెన్సులల్లో పచ్చి ద్రవ్యం గిడ్డంగులు కట్టుట కుపయోగిస్తున్నారేగాని, దానివల్ల లాభం పొందుట లేదని జానుగారు తెలుసుకోవాలనిరి. పంటదారులే మధ్య వారు లాభాలు పొందకుండ, మంచిధర తమకే లభించుటకై కోరినందున, యీ చట్టం చేయబడినదని, తెలిపిరి. పెట్టం పంటకాదు, పంటనుండి తయారయే వస్తువు. అట్లే కొబ్బరి కూడ "ప్రొడక్టు" అనిపించుకుంటుంది కాని పంటకాదు. అందుచే చట్టంలో అట్లు చేర్చనబడిన దనిరి.

అత్యావశ్యక వస్తువుల కంట్రోలు చట్టము ననుసరించి చేసిన ప్రకటనలు ఫోర్టు సెంటు జార్జి గజిటులోనే గాక, జిల్లా గజిటులో ప్రకటించినా సక్రమమునట్లు కంట్రోలు చట్టసవరణల్లో డా॥ రాజుగారు ప్రతిపాదించగ అంగీకరించబడెను.

వ్యవసాయదారుల ఋణభారాల నివారణ చట్టము వారి ఋణాలకేగాక, వారి భర్తల బాకీలకుగూడ వర్తించునట్లు 1948 చట్టము సవరించునట్లు గౌ॥ మాధవమీనన్‌గారు ప్రతిపాదించగ చర్చ లేకుండ అంగీకరించబడెను.

సభ రేపు మధ్యాహ్నం 3 గం. వరకు వాయిదా వేయబడినది.

ప్రభుత్వం తీర్చబలనిచో శాసనసభ్యులకు నివేదించవచ్చును. ఇవేవీ జరుగలేదు. దీనికి ఫలితముగా ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. ఇప్పుడు రైళ్ళు, తంతితపాలా శాఖోద్యోగులు సమ్మె చేయగలరని బెదరించుచున్నారు. ప్రభుత్వం ఈసమ్మెలను శీఘ్రముగా అణచివేయవలెనని డా॥ జాన్ గారు చెప్పిరి. ఈసమ్మెలకు కమ్యూనిస్టులు కారకులని చెప్పిరి. ప్రజలు సమ్మెదారుల పట్ల సానుభూతి చూపుటలేదని కార్మికుల చర్యలను ఖండించుచూ ప్రభుత్వం కఠినంగా అణచుటకు యత్నించుచున్నందుకు వారినభినందించిరి. కార్మికులు తిరిగి పనిలోనికి రానిచో ప్రభుత్వం ఇతరులను నియమించవలెనని సూచించిరి. ప్రభుత్వనియమాలను అనుసరించని కార్మికులను, ఉద్యోగులను కఠినంగా శిక్షించవలెనని చెప్పిరి. వారికి వేతనములను, సౌకర్యములను ఇచ్చుటలో మద్రాసుప్రభుత్వం తగు రీతినే వర్తించుచున్నదనిరి.

ఈసమ్మె ప్రభుత్వానికి విరుద్ధంగా జరుగుటలేదని, ప్రజలకు విరుద్ధంగా జరుగుచున్నదని చెప్పిరి.

అబ్దుల్ లతీఫ్‌సరూఖీగారు సమ్మెను ఖండించుచూ, ప్రభుత్వం కూడా సమ్మె జరుగుల కోరికలను తీర్చుటలో కొంత సానుభూతి చూపవలెనని చెప్పిరి.

బస్సు కార్మికులు ఇప్పుడు మధ్యవర్తిత్వానికి యత్నించడం కాని, ప్రభుత్వానికి నివేదించడంగాని, శాసనసభ్యుల సహాయంతో పరిష్కరించడంగాని అవకాశమున్నప్పటికీ కార్మికులు ఈ అవకాశములను పురస్కరించుకొనకుండా, సర్వనియమములనూ అతిక్రమించి సమ్మె చేయుట నిర్హేతుకమైనదని ఆర్. సూర్యనారాయణగారు చెప్పిరి. కార్మికులు స్వయంగా సమ్మెకు పూనుకొని బెదరించుటకు యత్నించుచున్నారు. ప్రజలకు వారిపట్ల సానుభూతిలేదు. ఎవరికోసం బస్సులేట్లను ప్రభుత్వం హెచ్చించిందో వారే సమ్మె చేయుట విపరీతముగా నున్నదనిరి. అధికులు ప్రయాణీకులు సమ్మె చేయవలసిన మాటయని చెప్పిరి. కండక్టర్లు ప్రయాణీకుల పట్ల ఎన్నడూలేని గౌరవ యుతముగా ప్రవర్తించరు. ఒకనాడు ఒక స్త్రీని అవమానించిన కండక్టరును ప్రభుత్వం శిక్షించగా నందుకు అందరూ సమ్మె చేసినారు. కార్మికులను యీరీతిగా వారిష్టము వచ్చినట్లు ప్రవర్తించనీయరాదనిరి. ప్రస్తుత పరిస్థితిలోగూడా కార్మికుల ప్రవర్తనే వారి పట్ల ప్రజలకు సానుభూతి కలుగకుండ చేసినదనిరి. కార్మికులు శిక్షార్హులని చెప్పిరి. ప్రభుత్వం తీసుకొన్న చర్యలు సూర్యనారాయణరావుగారు సముచితమేనని చెప్పిరి. కార్మికులు మధ్యవర్తిత్వమునకు అంగీకరించితీరవలెననిరి. తర్వాతి కూడా న్యాయముచేకూరనిచో అప్పుడు మాత్రమే సమ్మె చేయుట ఉచితము కాగలదనిరి. అయితే కార్మికులు క్షమాపణకోరి తిరిగి పనిలో చేరదలచినచో, ప్రభుత్వం కక్ష పహించకుండా క్షమించి తిరిగి చేర్చుకొనవలెనని సూచించిరి. కార్మికులు సక్రమమైన నాయకులను ఎన్నుకొన్నచో ఇట్టి దుస్థితి రాదనిరి. దేశంలో అరాచకం వ్యాపింపచేయాలని యత్నించేవారిని ఈ కార్మికులు విశ్వసించుచున్నచో దేశానికి అనర్థకం తప్పదనిరి. ప్రభుత్వం ఈ శత్రులను అణచుటలో ప్రజలు తప్పక తోడ్పడగలరని చెప్పిరి.

యస్. బి. ఆదిత్యన్‌గారు బస్సుకార్మికుల చర్యలను ఖండించిరి. కాని ప్రభుత్వం బస్సురవాణాను స్వాధీనపరుచుకొనుటే తప్పనీ, ఇప్పుడు తాత్కాలికపక్షమైనప్పటికీ ప్రభుత్వం కూడా నిర్వహించుట ఉచితంకాదనీ చెప్పిరి. వేతనములను హెచ్చించవలెనని కార్మికులు కోరుటలో తప్పులేదనిరి. ప్రభుత్వం ఏ సంస్థనైనా స్వాధీనపర్చుకొన దలచినచో కార్మికులను సైనికులు, పోలీసులతో సమానంగా అధికారులపై నియమించినగాని పరిస్థితి చక్కబడదని చెప్పిరి.

యం. నారాయణమీనన్‌గారు సమ్మెకు కారణములేవో కారకులెవరో జాగ్రత్తగా పరిశీలించవలెననిరి. వాస్తవంగా కార్మికులకు తీర్చవలసిన ఇబ్బందులున్నచో తీర్చవలసి యున్నది. లేక నిర్హేతుకంగా కమ్యూనిస్టు ప్రోద్బలంవల్ల సమ్మె జరుగుచున్నచో, ఇబ్బందులను తీర్చుయత్నించుటలో ఉపయోగముండదు. కమ్యూనిస్టులను వెంటనే అణచవలసిన అవసరమున్నది.

మంత్రి గోపాల రెడ్డిగారు ప్రభుత్వ చర్యకు అభినందించిన సభ్యులకు కృతజ్ఞత తెలిపిరి. కార్మికులు తమ ఇబ్బందులుంటవాణా శాఖోద్యోగులకు నివేదించగల అవకాశమున్నప్పటికీ వారట్టి యత్నము చేయకుండా ప్రభుత్వమును బెదరించి తమ ఇష్టము నెరవేర్చినట్లు ప్రవర్తించుచున్నారనిరి.

బస్సు కార్మికులతో సంబంధించిన వ్యవహారముల వివరములను మంత్రిగారు వివరించిరి. ప్రభుత్వం సమ్మె శాసనవిరుద్ధమని హెచ్చరించినప్పటికీ వారు పాటించలేదు.

20 వ తేదీని గంటసేపు సమ్మెఎందుకు జరిపినారో ఇంతవరకూ తాము గ్రహించలేక పోయినని మంత్రిగారు చెప్పిరి. వారు కోరిన అయిదు విషయాలనూ ప్రభుత్వం ఇచ్చుటేగాక, వారు కోరనిది కూడా ఇచ్చియున్నారు. ఇంక వారి మనస్తత్వమేమో తెలియకున్నది. ఇంక శాసన ప్రకారం పరిస్థితి చక్కబడవలసినదే నని మంత్రిగారు చెప్పిరి.

ఒకరోజున ఒక స్త్రీని అవమానించిన నేరంపై ఒక కండక్టరును శిక్షించగా కొందరు సమ్మెచేసిరి. కార్మిక సంఘ కార్యదర్శి సలహాపై సమ్మె నిలిపివేయబడినది. తరువాత ఇతర కంపెనీలలో కార్మికులనిమిత్తం పారిశ్రామిక న్యాయ సంస్థచేసిన సూచనలకు ప్రభుత్వం రవాణా శాఖలో అమలు జరపజాలదని మొదటి నుంచీ ప్రకటించుచునే యున్నది. అయినప్పటికీ వారు తిరిగి తిరిగి సమ్మెనోటీసులు ఇచ్చుచూ, వేతనముల హెచ్చింపు ఇతర సౌకర్యములు కోరుచునే యున్నారు. 1948 జూలైలో ఒకసారి, తరువాత ఒకసారి, వారి కోరికలను ప్రభుత్వం తీర్చింది. 1948 జూలైలో బెదరింపబడిన సమ్మెను వారు నూనుకున్నారు. తరువాత అక్టోబరులో సమ్మె చేయగలరని తిరిగి నోటీసు నిచ్చినారు. వారి మరతులన్నీ పరిశీలించబడినవి. తరువాత సమ్మె విరమించుకొనుమా సంఘ నిర్వాహకులు లేఖ వ్రాసినారు.

ద్రవ్యోల్బణ సమస్యా పరిష్కారం

అసెంబ్లీలో ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారి ప్రకటన

వ్యవసాయోత్పత్తి పెంచడానికై ఇంతలో పన్నువిధింపు ఉండదు

మదరాసు, జనవరి 26: అసెంబ్లీ నేడు సమావేశం కాగానే, మంత్రి అవినాశలింగం చెట్టిగారికి అస్వస్థతగా నున్నందున వారికి సంబంధించిన ప్రశ్నలు వాయిదా వేయబడ్డాయని అధ్యక్షులు ప్రకటించిరి. ద్రవ్యోల్బణం నివారించుటకు కేంద్ర ప్రభుత్వంవారు చేసిన శిఫార్సులను మదరాసు ప్రభుత్వంవారు నిరాకరించుటగూర్చి ఒక ప్రశ్నలు పలువురు సభ్యులడిగిరి. ప్రభుత్వంవారు, మద్యనిషేధం, జమీందారి బిల్లు వాయిదా వేయమని కోరిరి. కాని అంకుశగల యిబ్బందులు తాము చెప్పిన పిమ్మట, ఆదాయ వ్యయములు సరిపెట్టుకోమని వారు సూచించిరనియు, ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు బదులు చెప్పిరి. "కేంద్రప్రభుత్వం ఉత్తరువు నుల్లంఘించిన తరువాత సహాయం చేయుదురా అని ఒక సభ్యుడడుగ, కేంద్ర ప్రభుత్వంవారు సూచనలు చేసిరేగాని, ఉత్తరువు లొసంగలేదనియు, వారి సహాయం మనం తలబగ్గి ఉండుటపై ఆధారపడియుండదనియు, ఆదాయ వ్యయములు సరిపెట్టగల్గినది లేనిది ఫిబ్రవరి 26 వ తేదీ బజ్జటు దాఖలుచేసినపుడు తెలియగల దనియు మంత్రిగారు తెలిపిరి.

ఈ సందర్భమున ఉద్యోగులను తగ్గించుటగాని జీతాలు తగ్గించుటగాని చేయదలచిరాయని వేరొకరడుగ అట్టి సూచన లేవియు లేవని చెప్పిరి. ఉద్యోగులను తగ్గించే ప్రమాదం యింత తొందరలో లేదనిరి.

ఇండియా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వంవారు ద్రవ్యోల్బణంగూర్చి ప్రతిసూచన లేమియిన పంపిరా యని బి. ఎస్. మూర్తిగారడుగ రెండు ప్రభుత్వాలకు పొంతన లేదనియు, వారి సూచనలంగీకరింపజాలమని చెప్పి యితర యత్నములు చేస్తున్నామనియు తెలిపిరి.

మజీదు: అసెంబ్లీ సభ్యుల అలవెన్సులు పెంచుటగూడ, ద్రవ్యోల్బణం తగ్గించుటకేనా? (నవ్వు)

ద్రవ్యోల్బణ నిరోధానికై వ్యవసాయ రాబడిపన్ను విధింతురా యని బె. రాఘవయ్యగారడుగ, అట్టి అవకాశం చాల దూరంగా నుందని మంత్రిగారు చెప్పిరి.

దేశీయవైద్యం కర్ణ సర్జను

దేశీయవైద్య పాఠశాలయందు డా॥ అమృతలింగం (శేషప్రశ్న) గారిని, ఆయుర్వేద కంఠ వైద్యునిగా ఒక ఏడాది వరకు రూ. 250-30-400 జీతంపై నియోమించిరనియు, దేశీయ వైద్య విచారణ గూర్చి నియమించబడిన స్పెషలాఫీసరు శిఫార్సుపై స్థానికప్రజల అభిప్రాయం తెలుసుకొని, అతిడు నిపుణుడని తెలిసి నియమించితిమని, ఆరోగ్యశాఖ మంత్రి పలువురు వేసిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పిరి. ఆయుర్వేదంలో శస్త్ర చికిత్స ఉందా, యీ ఉద్యోగానికి అప్లయిజు చేశారా, డా॥ గురుపాదంవంటి వైద్యులను సంప్రదించిరా, యని ఒక రడుగ, డా॥ గురుపాదంగారికి ఆయుర్వేదంగూర్చి తెలియదనియు, పేరున్న వైద్యుడు కనుక నియమించితిమి. మందు లిచ్చును గాని శస్త్రచికిత్స చేయడని, మంత్రిగారు బదులు చెప్పిరి.

ఫిర్కా డెవలపుమెంటు అభివృద్ధి

ఫిర్కా డెవలపుమెంటుకి ఎంత ద్రవ్యం ప్రత్యేకించిరి, ఆ సీర్కము సంతృప్తికరంగా పని చేయుటలేదు కదా యని, శీఘ్రం అవిరుద్దీనుగారు అసెంబ్లీలో అడుగ మంత్రి గురుపాదంగారు, కోటి రూపాయలు ప్రత్యేకించ బడినవనియు, మొదటి సవత్సరమంతా 34 ఫిర్కాలలో సర్వే జరిగెననియు తరువాత చురుకుగా పని జరుగుచున్నదనియు చెప్పిరి. రెండేండ్లే అయింది కనుక ఎక్కువ అభివృద్ధి లేదు. ఇకముందు అభివృద్ధి యుండును. నియమింపబడిన పనివారిలో కొందరు సంతృప్తికరంగా పని చేయని మాట నిజమేనా మంత్రిగారనిరి. అన్ని ఫిర్కాలలోను మంచినీటి సదుపాయాలు 1949 అక్టోబరు నరికి పూర్తి కాగలవు. ఉపఫిర్కాలందు టవుసు ప్లానింగు నిబంధనలు వర్తించవు. ఫిర్కాలు స్వయంపోషకంగా నుండుటకు రెండేండ్లు గడువు చాలదని బి. ఎస్. మూర్తిగారి ఉపప్రశ్నకు బదులుగ చెప్పిరి.

కొండజాతుల విచారణ

కొండజాతుల పరిస్థితుల విచారణ సంఘం నివేదిక ప్రభుత్వానికి అందజేయబడినదనియు, అందలి శిఫార్సులు విచారింపబడుచున్నవనియు తరువాత అమలు జరుపబడుననియు, కోనేన సభ్యులకు నివేదిక అందజేయబడుననియు జె. రాఘవయ్యగారికి ప్రత్యుత్తరంగా, మంత్రి గోపాలరెడ్డిగారు తెలిపిరి. అందరికి నివేదిక పంపబడ్డదా యని ఇన్నేళ్లుగా నడుచు, ఎందరికీ నివేదికలు అక్షరాలు గలవో తెలుసుకొనుటకై, కొనబడినవారు నరఖాస్తులు పెట్టుట మంచిదనియు, అందరికి అవసరముండదనియు, మంత్రిగారనిరి. కమిటీవారు ఆంధ్రజిల్లాలు మాత్రమే సంచారం చేసిరికదా, అరవ జిల్లాలకు వేరే ఒక సంఘాన్ని నియమించరాయని ఒక రడుగ, అవకాశం లేదనిరి.

లారీ పెర్మిట్లు

1948 జనవరిమండి 30-9-48 తేదీలోగా 1521 పల్లికుకారియను లారీలకు 41 ప్రయివేటుకారి లారీలకు లైసెన్సు దరఖాస్తులురాగా, సెంట్రలురోడు ట్రాఫికుబోర్డువారు 1235 పల్లికు కారియను లకు, 37 ప్రయివేటు కారియ రులకు పెర్మిటు లిచ్చిరని, అసెంబ్లీలో ప్రశ్నోత్తరముల సమయమున, మంత్రి గోపాలరెడ్డిగారు తెలిపిరి.

ఆస్పత్రులన్ని నిండియున్నాయి

ప్రతి జిల్లాలోను హెడుక్వార్టర్సు ఆస్పత్రులు రోసులకు జాగా చాలక క్రిక్కిరిసి యున్నవి. భవనాలు పెంచుటకు ప్రస్తుతం వీలులేదని, ఆరోగ్యశాఖ మంత్రి గౌ॥ ఎ. బి. షెట్టిగారు, నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరముల సమయమున తెలిపిరి. అట్లయిన జాడ్యాలు వ్యాపించవాయని ఒక రడుగ, వ్యాపించకుండా తగు శ్రద్ధ వహించుచున్నామనిరి.

సంజీవరెడ్డిగారు అనంతపూరు జిల్లా ఆస్పత్రిలో మంచాలు చాలవుకదా, ఏమి చేయదలచిరని అడుగ, తాత్కాలికంగా కొన్ని షెడ్లు కట్టించదలచితిమనిరి. అసలాస్పత్రి అనారోగ్యమయిన స్థలంలో లేదా అనగా, జిల్లా ముఖ్యపట్నం మార్చి కట్టినపుడు ఆస్పత్రిస్థలం మార్చడంగూర్చి ఆలోచించబడునని, మంత్రిగారు తెలిపిరి

బస్సురేట్ల హెచ్చింపు శాసన సభలో ప్రశ్నలకు గోపాలరెడ్డి గారి జవాబు

బస్సురేట్లను హెచ్చించినందున అసంతృప్తి ప్రకటించుచూ ప్రభుత్వానికి కొందరు విజ్ఞప్తులు పంపినమాట నిజమేనని, పూర్వపురేట్లను తిరిగి అమలుజరుపు అలోచన ప్రభుత్వానికిలేదని మంత్రి గోపాలరెడ్డిగారు 25 తేదీన శాసనసభలో ప్రశ్నల కాలంలో బీగం అమీరుద్దీన్‌గారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ చెప్పిరి.

ప్రశ్న: మోటారురవాణాను ప్రభుత్వం ఏ ఉద్దేశంతో స్వాధీనపరుచుకొన్నదో అది ఇట్టి హెచ్చింపువలన విఫలం కాలేదా?—అది మీ అభిప్రాయం మాత్రమే.

ప్రశ్న: కార్మికుల వ్యవహారాలలో కూడా ఇటువంటిపద్ధతే అవలంబించినచో నేటి సమ్మెలవంటివి సంభవించకుండెడివని తెలియదా?—కార్మికుల విషయమై మేమెప్పుడూ సవ్యమైన విధానమునే అనుసరించుచున్నాము.

రజాఖాన్: క్రిందటిపర్యాయంమంత్రిగారు జవాబిచ్చినట్లు రేట్లు భరించలేని వారు నడిచిపోవచ్చునని చెప్పుటకేనా ప్రభుత్వం మోటారు రవాణాను స్వాధీనపరుచుకున్నది? ప్రభుత్వం స్వాధీనపరుచుకున్నతరువాత ప్రయాణీకుల కష్టాలు ఇనుమడించినట్లు ప్రభుత్వం గ్రహించగలిగిందా? లేకవారిగతి యేమైనా చూచుటకు శ్రద్ధలేకపోయిందా?

జవాబు: నడిచి వెళ్ళవచ్చునని నేను చెప్పలేదు. భరించలేనివారు ఏవిధంగానూ ప్రయాణం చెయ్యలేరుగదా? ఆయినప్పటికి రాబడికన్నుండుగా ప్రజలు అసంతృప్తి పడినవారనినా అభిప్రాయం. రేట్లు హెచ్చినందుకు కొందరికి కష్టంగా ఉన్నమాట నిజమే అందుకే స్టేజీలను మార్చుకొనువిషయమై ఆలోచించుచున్నాము.

అన్వర్: మీ పద్ధతి సవ్యమైనదని చెప్పదలచినచో మొదటి మైలుకుకూడా అర్థణాయే ఎందుకు నిర్ణయించకూడదు? అణా ఎందుకు పెట్టాలి?—ఇందుకే స్టేజీలు మార్చడానికి తలపెట్టుచున్నది.

ప్రశ్న: బస్సురేట్లను హెచ్చించినందువల్ల నేకదా ఇప్పుడు బస్సుకార్మికులు అధిక వేతనాలు అడుగుచున్నది. ప్రస్తుతము సమ్మె దానిఫలితమేనని ప్రభుత్వానికి తెలియునా?—తెలియదు.

బేగం అమీరుద్దీన్: ప్రతి మైలుకీ అర్థణా నిర్ణయించి మొదటి మైలుకి మాత్రం అణా నిర్ణయించడానికి కారణమేమిటి? తక్కువదూరం ప్రయాణంచేసేవారు బస్సులో నిండిపోయి దూరంప్రయాణంచేసేవారికి ఇబ్బందికలిగించకుండా అది నిర్ణయించబడింది.

రజాఖాన్: అసలు ప్రభుత్వానికి మోటారురవాణాపై వచ్చే ఆదాయం అంతా అణా టిక్కట్లపైనే గదా? తక్కువ దూరంప్రయాణంచేసేవారు అత్యధికంగా ఉండగా వారికే ఎందుకు అన్యాయం చేయాలి? అణా టిక్కట్లపైనే ఆదాయం అధికంగా వస్తున్నదన్న సంగతి నిజమే. అదేచిక్కుగా ఉన్నది. అందుల్లనే స్టేజీలను మార్చవలెనని ప్రభుత్వం యత్నిస్తున్నది.

ఆంధ్ర పేపర్ మిల్స్‌లో ఉత్పత్తి ప్రారంభం

ఆంధ్రపేపర్ మిల్స్‌ను ప్రభుత్వం స్వాధీనపరుచుకున్న తరువాత కాగితం ఉత్పత్తి ప్రారంభమైనదని, పూర్తి పని రెండు మాసాలలో ప్రారంభం కాగలదనీ, బోయిలర్ మొదలైనవన్నీ మరమ్మతు చేయబడినవనీ, అక్కడ ఉత్పత్తి అయిన కాగితం చుట్టగా అమ్ముడుపోవుచున్నదనీ మంత్రి సీతారామరెడ్డిగారు స్వామినాథన్‌గారి ప్రశ్న సందర్భంలో తెలిపిరి.

ఫాక్టరీని ప్రభుత్వం స్వాధీనపరుచుకొన్నప్పుడు కొన్ని యంత్రాలను పూర్వ యజమానులు భవ్వనిమాట నిజమేనా అని స్వామినాథన్‌గారు ప్రశ్నించిరి. ఫాక్టరీని అమ్ముటకు నియమింపబడిన లిక్విడేటర్ ఒకజాబితా తయారుచేసినారనీ, ఆ జాబితా ప్రకారం అన్ని వస్తువులూ ప్రభుత్వానికి అధీనం చేయబడినట్లు ప్రభుత్వోద్యోగి ఒకరు తనిఖీచేసి దస్కతు చేసినారని మంత్రిగారు చెప్పిరి.

ఫాక్టరి అమ్మకానికి ముందు పూర్వ యజమానులు కొన్ని కొత్త యంత్రములను కొనుటకు ఇంగ్లండులో ఆర్డరిచ్చి, వానిని ప్రభుత్వానికి అధీనపరచని విషయం నిజమేనా అని ప్రశ్నించిరి, ఆ విషయం తెలియదని మంత్రిగారు చెప్పిరి,

ప్రశ్న: మొదటి కంపెనీవారు ఇప్పుడు మరొక పేపర్ మిల్స్ స్థాపించుటకు యత్నించుచున్న విషయం ప్రభుత్వానికి తెలుసునా? తెలియదు. అటువంటి మిల్లు ఎవరైనా స్థాపించవలెనంటే ప్రభుత్వానికి ముందుగా దరఖాస్తు పెట్టుకోవలసి యున్నారు. అట్టి దరఖాస్తు ఏదీ ఇంతవరకూ రాలేదు.

రజాఖాన్: విదేశాలనుండి దిగుమతి అవుతున్న కాగితంతో ధరలో ఈ మిల్లు కాగితం పోటీచేయగలదా?

జవాబు: కొనేవారి సంఖ్య చూడగా విదేశీ కాగితంకంటె ఈ కాగితం చాలా చౌక అని బోధపడుతున్నది

కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం బాకీ

ఆర్థికమంత్రి ప్రకటన

చెన్నపట్నం, జనవరి 24: మదరాసు శాసనసభలో నేడుదయం ప్రశ్నల సమయంలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి ప్రశ్నలకు మంత్రి గోపాలరెడ్డిగారు సమాధానమిచ్చుచూ, చెన్నరాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి 1948 సెప్టెంబరు 16 వ తేదీవరకూ రు 3,36,23,911 బాకీ ఉన్నారనీ తెలిపిరి. దీనిపై సాలుకు నూటికి 4½ వంతుల చొ॥ వడ్డీ ఇచ్చుటకు నిర్ణయించబడింది. రెవిన్యూ రిజర్వుఫండు యావత్తు కేంద్ర ప్రభుత్వపు సెక్యూరిటీలలో పెట్టుబడిపెట్టినారు. దానిపై సాలుకు నూటికి 3 వంతులు వడ్డీ తీసుకొనుటకు నిర్ణయించబడింది. రెవిన్యూ రిజర్వుఫండులో కొంతభాగము నిచ్చి కేంద్ర ప్రభుత్వమునకు బాకీతీర్పు ఆలోచన మదరాసు ప్రభుత్వానికి లేదని కూడా మంత్రిగారు చెప్పిరి. అర్థసంవత్సర వాయిదాలలో అసలు కొంత, వడ్డీ కొంత తీర్చబడుచున్నది. 1937 ఏప్రిల్ 1వ తేదీని రాష్ట్ర స్వపరిపాలన ప్రారంభమైనప్పుడు ఉభయ ప్రభుత్వాలమధ్యనూ జరిగిన ఆర్థిక ఒడంబడిక ప్రకారము బాకీలను 1960 ఏప్రిల్ 1 వ తేదీకి ముందుగా బాకీలను తీర్చుటకు వీలులేదు.

అనంతపురం జిల్లాలో అనావృష్టి

రాయలసీమ జిల్లాలన్నిటిలోనూ బొత్తిగా వర్షములు లేకపోయినందున పంటలు పాడైనమాట నిజంకాదనీ, అనంతపురం తాలూకాలో మాత్రం మిగతా ప్రాంతములకంటె అధికంగా పంటలు పాడైనవనీ మంత్రి కళా వెంకట్రావుగారు నివర్తి వెంకటసుబ్బయ్యగారి ప్రశ్నకు సమాధానమిచ్చిరి.

కడప, చెంగల్పట్టు, రాయలసీమజిల్లాలు, నేలం మొదలైన నాలుగు దక్షిణాది జిల్లాలలో పంట లెట్లున్నవి తెలియచేయవలసినదనీ, రెమిషన్ ఇవ్వవలసిన అవసరమున్నచో తెలుపవలెననీ ప్రభుత్వం కలెక్టర్లకు ఉత్తరువులు చేసిందని కూడా తెలిపిరి.

రాజకీయబాధితులకు ధనసహాయమిచ్చుటకు ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు ప్రభుత్వకార్యక్రమము ననుసరించి భూదానమును పొందిన రాజకీయ బాధితులకు, వ్యవసాయమునకు పెట్టుబడి నిమిత్తం ప్రభుత్వం ధన సహాయం చేయుటకు నిశ్చయించినమాట నిజమేనని మంత్రి వెంకట్రావుగారు రజాఖాన్‌గారి ప్రశ్నకు సమాధానమిచ్చిరి. ఎంత ధనమివ్వవలెనో ఇంకనూ నిర్ణయింపబడలేదు.

ప్రశ్న: ఇంతవరకూ భూములు పొందినవారిసంఖ్య చాలాతక్కువగా ఉండగా, పొందినవారికైనా ఇంకభూములు స్వాధీనం కాకుండా ఉండగా, ఇట్టి నిర్ణయం హాస్యాస్పదంగాలేదా?

జవాబు: హాస్యాస్పదంగాలేదు. ప్రభుత్వం తనసహాయంచేసినదనే చెప్పాలి.

ప్ర: ఈ రీతిగా ఆస్తులను, ధనమును ఉచితంగా పార్టీసభ్యులకు ఇచ్చిన పార్టీ ఏదైన మరొకటి ప్రపంచంలో ఉన్నదా? అని నాకు తెలియదు. కాని ప్రపంచంలోని ఇతర దేశాలలో పార్టీలవారు భాగ్యవంతులు. ఆ పార్టీలు వారిసభ్యులకు ఇంతకుమించిన భాగ్యములు నిచ్చుచున్నారు.

అడవుల శాఖానిర్వహణలో శిక్షణ

శ్రీ నాగప్పగారి ప్రశ్నకు మంత్రి మాధవమీనన్‌గారు సమాధానమిచ్చుచూ అడవులశాఖ నిర్వహణ శిక్షణాలయానికి (డెహరాడూన్) గత రెండు సంవత్సరాలలో ఆరుగురు విద్యార్థులు ఈ రాష్ట్రం నుంచి పంపబడినారనీ, వీరందరూ దక్షిణాదిజిల్లాలకు చెందినవారేననీ తెలిపిరి. ఈ రెండు సంవత్సరములకు ముందు కొందరు విద్యార్థులు తెలుగుజిల్లాలనుంచికూడా పంపబడినారని చెప్పిరి.

బనగానపల్లినుంచి మద్యం అక్రమ రవాణా

బనగానపల్లిలో మద్యనిషేధం అమలు జరుగుటకుముందు అక్కడనుంచి కర్నూలు అనంతపురం జిల్లాలకు అక్రమంగా మద్యం రవాణా చేయబడుచున్నదనీ, బనగానపల్లి సంస్థానపు దివాన్‌కు, మద్రాసు ప్రభుత్వంలో మద్యనిషేధశాఖ సహాయకార్యదర్శికి స్నేహం ఈ నందు వల్ల ఇది సంభవమైనదనీ కర్నూలు అనంతపురంజిల్లాలకు చెందిన నలుగురు శాసనసభ్యులు ప్రభుత్వమునకు ఫిర్యాదుచేసినమాట నిజమేనని మంత్రి నరుపాదంగారు నాగప్పగారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ తెలిపిరి. ఈ విషయమై ప్రభుత్వం విచారించగా సహాయకార్యదర్శి దోషమేమీలేదని తెలిసినది. అయినప్పటికీ వారి నా పదవినుంచి మరో పదవికి మార్చినారు. శాసనసభ్యుల ఫిర్యాదు వివరాలను తెలిపినందువల్ల ఉపయోగమేమీ లేదనీ, నలుగురు శాసనసభ్యుల పేర్లు తెలుపుట క్షేమంకాదని మంత్రి గారు తరువాత ప్రశ్నలకు సమాధానము చెప్పిరి.

జమీందార్లకు నష్టపరిహారం

శ్రీ బి. యస్. మూర్తిగారి ప్రశ్నకు మంత్రి వెంకట్రావుగారు సమాధానమిచ్చుచూ రద్దుపరచబడుచున్న జమీందారీలకు నష్టపరిహారమును ఏరీతిగా చెల్లించవలెనో ఇంకనూ నిర్ణయించలేదని తెలిపిరి. శాసనమును గవర్నర్ జనరల్ ఆమోదించుటకు ఇంకనూ నాలుగు లేక ఆరువారములు పట్టునని చెప్పిరి. ఫెడరల్‌కోర్టు అడ్వొకేట్ జనరల్ నష్టపరిహారము ధనరూపమున ఇచ్చినగాని న్యాయబద్ధము కాజాలదని ఆక్షేపణ తెలిపినమాట నిజమేనాఅని బీగం అమీరుద్దీన్‌గారు ప్రశ్నించగా, ఆఅడ్వొకేట్ జనరల్ చెప్పినది రహస్య విషయమైనందున ఏమీ చెప్పజాలనని, అదిగాక వారి సలహా కేంద్రప్రభుత్వమున కిచ్చినదే గాని తమకు సంబంధములేదని మంత్రిగారు సమాధానమిచ్చిరి.

తిరువాన్కూరు ఎరువులఫాక్టరీ

తిరువాన్కూరు ఎరువుల ఫాక్టరీలో రాష్ట్రప్రభుత్వం మొత్తం రు 40 లక్షల విలువగల వాటాలు తీసుకొన్నదని మంత్రి సీతారామరెడ్డిగారు స్వామినాథన్ గారి ప్రశ్నకు సమాధానమిచ్చిరి.

ధాన్యసేకరణలో మినహాయింపులు

డా॥ సుబ్రహ్మణ్యంగారి ప్రశ్నకు మంత్రి డా॥ రాజన్‌గారు సమాధానమిచ్చుచూ, రైతులవద్ద ధాన్యమును సేకరించు నప్పుడు ఆ రైతుల అవసరాలను గమనించి అదనంగా మిగిలినచో అది మాత్రమే సేకరించవలెనని ప్రభుత్వం ఉత్తరువు లిచ్చినందున ఇన్ని ఎకరాలకు లోబడి సాగుచేయుచున్న వారివద్ద నుంచి ధాన్యం సేకరించ రాదనే నియమం అనవసరమని చెప్పిరి. జొన్నల విషయంలో మాత్రం గత సంవత్సరం అనావృష్టివల్ల పంటలు పాడైనందున సంవత్సరం వరకు ఏడెకరాలకు లోబడి సాగుచేయుచున్న వారివద్ద నుంచి ఏమి సేకరించరాదని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ప్రభుత్వోద్యోగుల సెలవు నియమాలు

1933 సెప్టెంబరు 4 వ తేదీకి ముందు ప్రభుత్వోద్యోగములో చేరినవారినే, తరువాత చేరినవారికే సెలవులను సరించి నియమాలలో వ్యత్యాసము లున్నమాట నిజమేనని మంత్రిగోపాల రెడ్డిగారు దొరైరాజపాలప్పన్‌గారి ప్రశ్నకు సమాధానమిచ్చిరి.

పచ్చయ్యప్ప కళాశాలలో ముస్లిములు క్రైస్తవులకు ప్రవేశం

పచ్చయ్యప్పకళాశాలలో ఈ సంవత్సరం చేరుటకు దరఖాస్తులు పెట్టిన హరిజనులనందరినీ చేర్చుకొన్నారనీ, ముందునుంచి మహమ్మదీయులు, క్రైస్తవులనుకూడా చేర్చుకొనుటకు అంగీకరించవలెనని ప్రభుత్వం కళాశాలాధికారులకు ఉత్తరువు చేసిందనీ, వారుకూడా అంగీకరించినారనీ మంత్రి అవినాశలింగంగారు వేదరత్నంపిళ్లెగారి ప్రశ్నకు సమాధాన మిచ్చిరి.

కృష్ణాజిల్లాకు అక్రమంగా ఎరువుల రవాణా

ఈ సంవత్సరం ఆరంభంలో గుంటూరు జిల్లానుంచి కృష్ణాజిల్లాకు అక్రమంగా లారీల నిండా ఎరువులను రవాణాచేయుచుండగా జిల్లా వ్యవసాయశాఖాధికారి నిరోధించిన విషయంకాని, ఆపైన ప్రభుత్వ అభివృద్ధి శాఖాధికారి సిఫార్సుపైన వానిని విడిచిపెట్టిన విషయంకాని వాస్తవం కాదని మంత్రి మాధవమీనన్‌గారు జెన్నెలకంటి రాఘవయ్యగారి ప్రశ్నకు సమాధానమిచ్చిరి.

జంతుబలి నిషేధశాసనం

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదం

చెన్నపట్నం, జనవరి 26: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నేడుమధ్యాహ్నం ప్రశ్నల కాలానంతరం శ్రీ యస్. బి. ఆదిత్యన్‌గారు బలినిషేధ శాసనమును ప్రతిపాదించిరి. 1919లో ప్రజలు క్రూరముగా హింసించరాదని నిషేధించు శాసనం అమలు జరిగినది.

ఇప్పుడు పశువులను బలియిచ్చుట నిషేధించవలెనను ఉద్దేశముతో ఈ శాసనమును ప్రతిపాదించు చున్నారని ఆదిత్యన్‌గారు చెప్పిరి. దక్షిణాది ప్రాంతాలలో మతము పేరుతో జంతుబలి ఎట్లు జరుగుచున్నదీ వారు వివరించిరి. 1937 లో. కాంగ్రెస్ అధికారములోనికి రాగానే, జంతుబలిని ప్రచారముద్వారా కొంతవరకు నిరుత్సాహపరచ గలిగినారు. ఆదినములలో జంతుబలిని నిరసించుచూ గాంధీజీ, పండిట్ నెహ్రూ మొదలుసవారు చెప్పిన వాక్కులను చదివిరి. క్రమంగా దేవాలయాలలో జంతుబలి ఆచారం సన్నగిల్లినది.

ప్రస్తుతశాసనం ప్రచురించబడగానే దాదాపు 200 సంస్థలు, అనేకమంది వ్యక్తులు ఈశాసనమును ప్రోత్సాహపర్చుచూ నివేదికలు పంపినారని చెప్పిరి. జంతువుల బలి గాంధీజీ నిరసించుచూ, ప్రాణము మానవునిదైనా జంతువుదైనా ఈ విషయములో సమానముగానే భావించవలెనని చెప్పినారు.

మంజయ్య హెగ్డె ఇట్టిశాసనము ఇదివరలోనే అమలుజరిపి యుండవలసి యున్నదనిరి. ఆర్. సూర్యనారాయణరావుగారు శాసనమును బలపర్చుచూ, ఇట్టి శాసనమువలన ఉద్దేశము నెరవేరునో నెరవేరదో అని సందేహము వెలిబుచ్చిరి. తరువాత శాసనములో కొన్ని లోపము లున్నవని చెప్పుచూ వానిని వివరించిరి. బలి నిచ్చు నేరమునకు శాసనములో సూచించబడిన శిక్ష చాలదని చెప్పిరి. "బలి" అను మాట నిర్వచనకూడా సవరించవలసి యున్నదనిరి.

శ్రీ డి. కృష్ణమూర్తిగారు ఈ శాసనం మతవ్యవహారములో జోక్యం చేసుకొనుట ఉచితంకాదనీ, శాసనముల వల్ల దురాచారములను నివారించుటకు యత్నించరాదనీ, ప్రచారమువలన సంస్కరణ తెచ్చుటకు యత్నించవలెనని చెప్పుచూ శాసనమును ప్రతిఘటించిరి. అసలు ఇట్ట శాసనమును అమలుపరచుట దుస్సాధ్యమని చెప్పిరి.

ప్రతికూలపక్ష నాయకులు డా॥ జాన్‌గారు శాసనమును బలపర్చుచూ, ప్రజాభిప్రాయము దీనికి పూర్తిగా అనుకూలముగా నున్నదని చెప్పిరి.

మంత్రి శ్రీ మాధవమీనన్‌గారు ప్రభుత్వం శాసనమును ప్రతిఘటించదని చెప్పిరి. ఈ శాసనమువల్ల పూర్తిగా జంతుబలిని నిషేధించుట సాధ్యము కాకపోయిననూ, ప్రజలలో అనుకూలప్రతికూలాభిప్రాయము లున్నప్పుడు, శాంతిని కాపాడుటకైనా ఇట్టిది అవసరము అని చెప్పిరి. మంత్రి డా॥ రాజన్‌గారు కూడా బలపర్చుచూ, దురాచారాలను మానుపుటకు శాసనము లెంతవరకు వినియోగపడునో సందేహము ప్రకటించిరి. అయిననూ ఏదో ఒక శాసనముండుట మంచిదే ననిరి.

తరువాత క్లాజువారి చర్చ జరిగినది. శాసనమంతటిలోనూ 'జంతుబలి' అను చోట 'జంతువులు, పక్షులబలి' అను మాటల నుంచవలెనని మంత్రి మాధవమీనన్‌గారు ఒక సవరణను ప్రతిపాదించిరి. సవరణ అంగీకరించబడినది. 8 వ క్లాజులో బలిఇచ్చిన వారికి విధించు శిక్ష మూడు మాసముల ఖైదుతో కలిసిగాని బదులుగాగాని రు 300 జరిమానా విధించవలెనని సూచించుచూ సూర్యనారాయణరావుగారి సవరణ కూడా అంగీకరించబడినది. మిగతా క్లాజులన్నియు ఆమోదించబడినవి. శాసనం కౌన్సిల్‌చే ఆమోదించబడినది.

ముస్లిం మతసంస్థల నిర్వహణ శాసనం

తరువాత అబ్దుల్ లతీఫ్ ఫరూఖీగారు ముస్లిం మతసంస్థల నిర్వహణను సక్రమముగా జరిపించుటకు గాను ఒక బోర్డును నియమించవలెనని సూచించుచూ కౌన్సిలులో ఒక శాసనమును ప్రతిపాదించిరి.

సభానాయకులు డా॥ రాజన్‌గారు ఈ శాసనమును గురించి ప్రభుత్వం ఎట్టి బాధ్యతనూ వహించజాలదని చెప్పిరి. హిందూ మతసంస్థల శాసనం గురించి జరుగుచున్న ఆందోళన దృష్ట్యా ప్రభుత్వ అల్పసంఖ్యాకులైన మహమ్మదీయుల మతమునకు సంబంధించిన ఈ శాసనమును గురించి మహమ్మదీయుల అభిప్రాయమును తెలుసుకొనుట మంచిదని డా॥ రాజన్‌గారు సూచించుచూ ఒక సవరణ ప్రతిపాదించిరి. సవరణ ఆమోదించబడినది.

ప్రజాభిప్రాయమును తెలుసుకొని తిరిగి ప్రతిపాదించుటకు ఎంత వ్యవధి నివ్వవలెనో కొంత చర్చ జరిగిన తరువాత, ఆరుమాసములు ఇచ్చుటకు నిర్ణయించబడినది.

ఇపుడు మద్రాసులో క్రౌన్, స్టార్ టాకీసులోను తమిళనాడు, ఆంధ్రదేశ కేంద్రములందంతటను అనేకచోట్లను ప్రదర్శింపబడుచున్నది.



గడియారములు



పేరొందిన అందమగు గడియారములు అన్నిరకములు మేము తెప్పించియున్నామని తెలుప సంతసించుచున్నాము

పేరొందిన అన్నిరకముల స్విస్ గడియారములు

దిగుమతి చేయువారు

డీలర్లకు మాత్రమే కోరినవారికి టోకుధరల జాబితా పంపబడును.

LEON WATCH CO.

20, అబ్దుల్ రహమాన్ వీధి, బొంబాయి 3.

Grams -"LEOWATCH"

షరా:— జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

కవెంట్రీ విక్టర్ డీసెల్ ఇంజన్లు



మా క్రొత్త ధరల ప్రకటన
5/7 హెచ్. పి. స్టాండర్డు రు 1,300/-
7/9 హెచ్. పి. స్టాండర్డు మోడల్ రు 1,750/-

సిద్ధంగా నున్న స్టాక్‌నుంచి లభిస్తాయి.

వ్యవసాయానికి పనికివచ్చే అనేకరకాల పంప్ సెట్లు గూడా లభిస్తాయి. వాటిని ఆయా ప్రదేశాలలో అమర్చడానికికూడా పూనుకుంటాము. ఈ అమ్మకానికి తోడు మా వద్ద విశేషంగా విడిభాగాలు స్టాక్ చేయబడివున్నవి.

సౌత్ ఇండియాలోని సోల్ సెల్లింగ్ ఏజెంట్లనుండి ఈ అసలైన ఇంజన్లనే కొనండి.

ఈ ఇంజన్లు, ఎలెక్ట్రిక్ మోటార్లు, పంప్ సెట్లు వగైరాలను ఆంధ్రదేశంలో ప్రత్యేకంగా డిస్ట్రిబ్యూటర్లుగా పనిచేయదలచినసంస్థలు, స్టాకులను నిల్వచేసుకోగలిగినవి 1949 జనవరి 31-వ తేదీలోపున మాకు తెలియపరచక్కోరెదము. ఈసంస్థ తరఫున ఒక ప్రతినిధి అట్టి సంస్థలతో సంప్రదించడం నిమిత్తం ఫిబ్రవరి ఆరంభంలో ఆంధ్రదేశంలో పర్యటన సాగించనున్నాడు.

సౌత్ ఇండియన్ ఎక్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్

పోస్టు బాక్సు నెం. 37, మెకాలీన్ స్ట్రీట్, మద్రాసు.

అతి పేరొందిన నాణ్యమగు అసలు వేపనూనె సబ్బు. చర్మ వ్యాధులనుండి శరీరమును కాపాడి, చర్మమును ఆరోగ్యముగాను అందముగాను వుంచును.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ పౌష బ॥ చతుర్దశి 1949 సం॥ జనవరి 28 శుక్రవారం

॥ శుద్ధ ప 6-52 ఉ॥ సా 8-59 వర్జ్యం రా 1-20 ల 3.4 కు.

బ॥ అమా॥ జనవరి 29 శనివారం

॥ అమా॥ ప 8-11 శేష రా 11-[illegible] వర్జ్యం రా 3 27 ల 5-13 కు.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ పౌష బ॥ చతుర్దశి

శుక్రవారం

బ్రిటన్ పాలస్తీనా విధానం

తను సామ్రాజ్యమును సంరక్షించుకొనుటకు బ్రిటిష్ అధికారులు మధ్యప్రాచ్యమందలి అరబ్ రాజ్యముల సహాయ సహకారములపై ఆధారపడియున్నట్లే అమెరికాలో అధికారమునందున్న పక్షము తమ అధికారమును నిలుపుకొనుటకు ఎక్కువగ యూదుల సహాయముపై ఆధారపడవలసియున్నందున యూదులకు అరబ్బులకు కలహకారణమైన పాలస్తీనా విషయములో బ్రిటన్, అమెరికా ప్రభుత్వములు పరస్పర విరుద్ధవిధానములను అనుసరించవలసివచ్చుటయం దాశ్చర్యపడనవలసిన విశేషమేమియు లేదు. ఈ క్షణము నుండి వైతొలగవలసివచ్చుటతో బ్రిటన్, ట్రాన్స్‌జోర్డాన్‌ను దగ్గరకు తీసినది. అబ్దుల్లా రాజుకు తన రాజ్యమును స్థిరపరచుకొనుటకు, విస్తరింపచేసుకొనుటకు బ్రిటన్ అవసరమైనంత సహాయము చేయుచున్నది. అట్లు గత ఎన్నికలకు పూర్వము, అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ యూదులయెడ తన సానుభూతిని ప్రకటించుకొనుటకు ఇజ్రాయిల్ ప్రభుత్వమును గుర్తించెను. అమెరికా, రష్యాలు ఒకదానితో మరొకటి పోటీపడి ఇజ్రాయిల్‌ను గుర్తించినందులకు బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్ దుఃఖించుటలో అసాధారణ మేమియులేదు. బ్రిటన్, అమెరికా ఆర్థిక సహాయమును అర్థించిన నాటినుండియు ప్రధానమైన ప్రపంచ వ్యవహారములందు ముందుగ అమెరికా ప్రభుత్వముతో సంప్రతించి, ఆ ప్రభుత్వ అభిమతమును సాటించుచుండెను. కనుకనే పాలస్తీనా విభజనకు బ్రిటన్ సమ్మతించెను. ఒక్క ఇజ్రాయిల్ ప్రభుత్వమును గుర్తించుటలో తప్ప, పాలస్తీనాకు సంబంధించిన ప్రతివిషయములోను బ్రిటిషు ప్రభుత్వము అమెరికా ఏ క్షణములో ఏ విధానమును అనుసరించిన, ఆ సమయములో ఆ విధానమునే ఆమోదించుచుండెను.

అమెరికా ప్రభుత్వము మాత్రము పరిస్థితుల కనుగుణముగ తన వైఖరిని, విధానమును మార్చుకొనుచు సమితి నిర్ణయమును, బర్నాడోట్ ప్రతిపాదకమును కూడ తిరస్కరించి, వేరొక పథకమును అమలుజరుప యత్నించుచున్నది. కనుక పాలస్తీనా విషయములో బ్రిటన్ ఒక స్వతంత్ర విధానమును అవలంబింపలేకుండెను. ప్రథమ ప్రపంచ సంగ్రామమునుండి ఈ సమస్య విషయములో బ్రిటిష్ ప్రభుత్వము అనుసరించుచున్న విధానమే నేటి దుస్థితికి కారణమని బెవిన్ మొదట అంగీకరించవలసివచ్చెను. మొన్న కామన్సు సభయందు మధ్యప్రాచ్యము, పాలస్తీనాలపై చర్చను ప్రారంభించుచు బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ చేసిన దీర్ఘప్రసంగము ప్రస్తుత ప్రభుత్వ విధానమును సమర్థింప జాలకపోయినను గత మూడు సంవత్సరముల లోనే బ్రిటిష్ ప్రభుత్వ వైదేశికవిధానము ఒక పద్ధతిలో లేదని మాత్రము స్పష్టముచేసెను.

ప్రథమ ప్రపంచ సంగ్రామమున యూదులు తమకుచేసిన విశేష సహాయమునకు కృతజ్ఞతగ, ప్రతిఫలముగ పాలస్తీనా యందు యూదులకు జాతీయావాసమును కల్పింతుమని హామీనిచ్చిరి. ద్వితీయప్రపంచసంగ్రామమున, అరిబు రాజ్యములు తోడ్పడినందున పాలస్తీనా అరబ్ రాజ్యము కావలెనని బ్రిటిషుప్రభుత్వము భావించుచున్నది. ప్రథమ, ద్వితీయ సంగ్రామముల మధ్య కాలమున బ్రిటన్ ట్రాన్స్‌జోర్డాన్‌ను సృష్టించినది. 1922కు పూర్వము ట్రాన్స్‌జోర్డాన్ పాలస్తీనాలో ఒక భాగముగనే యుండెను. ఇపుడు బ్రిటిషు ప్రభుత్వము మిగత పాలస్తీనాను ఈ భాగములో చేర్చి ట్రాన్స్‌జోర్డాన్ రాజ్యమును నెలకొల్ప సంకల్పించినది. ఈ విధానమును ఏ నీతి ననుసరించిగాని, ఏ సూత్రము ననుసరించిగాని బ్రిటిషుప్రభుత్వము సంప్రతింపజాలదు. కనుకనే బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్ తనవిధాన విమర్శలకు తగిన సమాధానము ఇవ్వలేకపోయెను.

ప్రస్తుతము రోడ్సుదీవిలో జరుగుచున్న సంప్రతింపుల ఫలితముగ పాలస్తీనా సమస్యాపరిష్కారము కాగలదని బెవిన్ వెల్లడించిన విశ్వాసమునకు తగిన ఆధారములు కన్పించుటలేదు. ఈజిప్టు - ఇజ్రాయిల్ ఒప్పందము కుదరవచ్చును. కాని నెగెవ్ ఎడారిలో కొంత ప్రాంతమును ట్రాన్స్‌జోర్డాన్‌కు సంక్రమింపవలెనను వాదమును ఇజ్రాయిల్ ఎన్నటికిని అంగీకరింపక పోవచ్చును. బ్రిటన్, ట్రాన్స్‌జోర్డాన్ పక్షమున ఈ ప్రతిపాదనలు చేయుచున్నంతకాలము యూదు - అరబ్ సమస్య పరిష్కారముగాదు.

బ్రిటిష్ ప్రభుత్వ విదేశాంగ విధానము ఇంతవరకు సమస్యల పరిష్కారమునకు గాక, అది క్లిష్టమగుటకే తోడ్పడినదను ఆరోపణ నిరాధారమైనది గాదని ఒక విధముగ బెవిన్ ప్రసంగమే స్పష్టము చేసినది. అట్టి పరిణామమునకు తాను బాధ్యుడను గానని బెవిన్ సమర్థించుకొనవచ్చును. అందువలన విషమించిన అంతర్జాతీయ పరిస్థితులు చక్కబడవు.

సంస్థానాల వారికి పన్నులు హెచ్చరిక

బొంబాయి, జనవరి 26: నిన్న సాయంకాలము సర్దార్ పటేలు మునిసిపాలిటీ బోర్డు వారిచ్చిన సన్మానపత్రమునకు జవాబు చెప్పుచు, సర్దార్ పటేలు ఇట్లు చెప్పెను.

"మనకు స్వాతంత్ర్యము వచ్చెను గాని స్వేచ్ఛ [illegible] ఏర్పడలేదు. స్వాతంత్ర్య తత్వము తెలియనివి మనకు ప్రజాజనములేదు. స్వతంత్ర దేశములో వ్యక్తిత్వములకు తావులేదు. మనము అనేక గతులలోనున్నవారికొరకు పాటుపడవలెను. పరాధీనతలో దేశమున్నప్పుడు బ్రిటిషువారు తమస్వలాభముకొరకు ఇక్కడి అనేక సంస్థానములైన సంస్థానములను నెలకొల్పిరి. ఈ సంస్థానములు పరిధిగల రాష్ట్రములతోనూ, ప్రముఖులుగానూ చేర్పబడుటకు సమ్మతించిన సంస్థానాధిపతుల వివేకము కొనియాడదగినది. భారత ఏకీకరణ ఇంకను సాగుచున్నది. ఇది పూర్తియై భారత రాజ్యము ఒకే పతాకముపై నిర్మాణము కావలెను. జాగీర్దార్లు మొదలగువారు కాలపాటు పరి, దేశముకొరకు తమ స్వార్థమును త్యాగము చేసినచో కీర్తి గంధము లబ్బుతుంది. లేనిచో ఇండియా భాగ్యోదయమున వారికి స్థానముండదు."

'స్వరాజ్యము సురాజ్యముగా చేసుకోవలెను'

చెన్నపురి బహిరంగసభలో రాష్ట్రపతి పట్టాభి హితము

చెన్నపట్నం, జనవరి 26 "స్వాతంత్ర్య మహాత్ముని పేరు స్మరించినంతనే దేశసేవకు ప్రాణములు ధారపోసిన వీరు లందరిని స్మరించుచున్నాము. గాంధీగారి చేతులలోనే, ఆ వీరాధివీరులలోనే మిగతావారంతా లీనమై ఉన్నారు. దేశానికై యెందరో వీరులు కష్టపడ్డారు. బాధలు అనుభవించారు. అట్టివారంతా పునాదిలో పడ్డారు. ఇప్పుడు మనకు పైమెరుగే కనిపిస్తోంది. మనము సాధించిన స్వరాజ్యమును సురాజ్యముగా మార్చుకోవలెను" అని అఖిల భారత కాంగ్రెసు మహాసభాధ్యక్షులు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు నేటి సాయంత్రం రాయపేట కాంగ్రెసు భవన ఆవరణలో తమిళాంధ్ర కాంగ్రెసుల ఆధ్వర్యమున జరిగిన మైలాపూర్ సంస్మరణ సభలో మాట్లాడుచూ చెప్పిరి. పట్టాభిగారు తెలుగులో మాట్లాడగా మంత్రి భక్తవత్సలం గారు తమిళములోనికి అనువదించిరి. ప్రకాశం, సాంబమూర్తి, కామరాజనాడారు ప్రభృతులు సభ నలంకరించిరి.

డా॥ పట్టాభి ప్రసంగం

డా॥ పట్టాభిగారు ఉపన్యసించుచూ ఇటుల చెప్పిరి.

"ఈ సభలో ఏం మాట్లాడాలి అనే సందేహం కల్గుతోంది. ఇక్కడికి యెప్పుడు వచ్చినా ఇదే కష్టం. ఉత్తర హిందూస్థానంలో హిందూస్థానీలో మాట్లాడుతాను. ఇక యెప్పుడు వచ్చినా హిందూస్థానీలోనే మాట్లాడతాను. నేను ఇవాళ ఇక్కడ తెలుగులోనే మాట్లాడతాను. చెన్నపట్నం తెలుగురాజ్యం చేద్దామని కాదు. (నవ్వు) అల్లా అని చెన్నపట్నం మారదని కాదు. అది ఎవరో కోర్టువారు వచ్చి తేలుస్తారు. మనకు సంబంధం లేదు.

మనకు స్వరాజ్యం వచ్చిందని సంతోషిస్తున్నారు. నాకూ సంతోషమే. కాకు సుఖాలకన్న కష్టాలు ఎక్కువగా ఉన్నాయి. మీకు సుఖాలు కష్టాలు ఉన్నాయి. రాజ్యం వచ్చిందిగాని స్వరాజ్యం రాలేదు. పిల్ల పెద్దదై అత్తారింటికి వెళ్లాక తల్లిదగ్గర చూపే మంకుతనం, తండ్రిదగ్గర గారాబం పెనిమిటిదగ్గర సాగుతుందా? మామ, అత్త అంటే భయం, పెనిమిటి అంటే భక్తి ఉండాలి. పీఠిలోకివచ్చి కూర్చోనేందుకు వీలులేదు. జాగ్రత్తగా భిడియంగా సిగ్గుగా ఉండాలి. పుట్టింటివుండి అత్తింటికి వెళ్లేసరికి ఎంతో భేదమో ఆలోచించండి. చిన్నప్పుడు పెళ్లిచేస్తే అత్తారింటికివెళ్లి నోములు నోచుకోవడం భక్తికృత్యాలు అలవాటు అవుతాయ్. మామగారింట్లో మనవు ఏర్పడుతుంది. కాలేజినుంచి వచ్చాక 16 ఏండ్లపిల్లను పెళ్లిచేసి అత్తారింటికి పంపిస్తే ఎల్లా మెలగాలో తెలియదు. మనకు స్వరాజ్యం రావడం అల్లా ఉంది మనకష్టాలు సుఖాలు ఈ దృష్టిలో ఆలోచించుకోవాలి.

మనమంత్రులు మారారు సెక్రటేరియట్ మారలేదు. వారి భావాలు మారలేదు. కొత్తసంగతి చెబితే వారికి భయం. రెండు మూడేళ్ళలో ఆడిటర్ జనరల్ నుండి ఆక్షేపణ వస్తుందని భయం. వీలులేదంటే పోతుంది. సెక్రటేరియట్ దగ్గరకు వెళ్లినా వాళ్ల జాగ్రతకోసం వీలుపడదంటారు.

మన మంత్రులు కీసంగతులన్నీ క్రొత్త. డైయిల్లోక్ వెళ్లడం నేర్పాము గాని, పరిపాలన నేర్పలేదు. గాంధీగారు అంగుళికి రెండు విధాల పోరాటం జరిపారు. ఒక విధంగా ధిక్కారం పెడుతూ, గవర్నమెంటు అధికారం ఎక్కడ నున్న జుట్టెందో అక్కడ కొత్త గవర్నమెంటు పెట్టారు. విదేశ వస్త్ర బహిష్కారం దగ్గర స్వదేశీ పెట్టాడు. కోర్టుల బదులు పంచాయతీలు పెట్టాడు పోట్లాడుటు మాన్పడానికి హిందూ ముస్లింలు ఏకంగ కమ్మన్నాడు. నిమ్న జాత్యుద్ధరణ చెప్పాడు. గ్రామ వ్యవహారాలు జాగు చెయ్యమన్నాడు. పాడి పంట పెంచమన్నాడు వ్యవసాయాభివృద్ధి గోసంరక్షణ చెయ్యమన్నాడు. త్రాగుడు మానమన్నాడు. అందరూ నీతిమార్గంలో నడవమన్నాడు. మన మేమి చేశాం? మనకు పట్టించే కార్యం తప్పించి మిగతా వాళ్ల పనిగా వాళ్ళము చెయ్యమన్నాము. స్త్రీలకు విద్యార్థులకు మాన మన్నాము. శాసనసభ్యులు స్త్రీలకు కోర్టులకు వెళ్లవద్దన్నాడు. వీరిద్దరు కలిసి భిక్షగాళ్లు త్రాగుడు మానమన్నారు. స్త్రీలూ, శాసనసభ్యులు వారి వారి పద్ధతి మానుతే త్రాగుడు అమ్మేవాళ్లు త్రాగేవాళ్లు మానుతారు మన్నారు. అప్పుడు శ్రేయస్తా నివారణ వారిజన్మోద్ధరణ మంటుకు పద్దని త్రాగుబోతులకుమ్మలు మొదలయ్యాక నాయకర్లు గొడ్డు చెప్పారు. గాంధీగారు స్థానీయులంక న్యాయంగా కనీసం ఏకాభిప్రాయమైనా సాధించాలి. ఇంతా నిర్మాణ కార్యక్రమం.

స్వరాజ్య అర్థం

స్వరాజ్యంవస్తే ఖద్దరు ఎందుకు? క్రీస్తు [illegible] ఎందుకు ఎత్తివేయాలి. అంటున్నారు. ఎరిమిటికువారు తమభాగం కూడా చేసుకోవాలనుకున్నారు అనుకనే కాంగ్రెసు కొత్తపద్ధతిలో పైకి వస్తున్నాము. అది పార్టీలో బ్లాంబుఫారమాలు ఎన్నికలువచ్చినప్పుడుంది పార్టీ. అదియ్యాక్టర్ ఫారం. మొన్నటి ఎన్నికలకు పెట్టినప్పుడు ఎలెక్షనులో, ఎన్నికారు గదా కల్లు తాగుకాణాలు ఎదుకు, ఎత్తివెయ్యకూడదన్నారు. 1936 లో శాసనసభ వచ్చిన పుడు 1945 లో అన్ని ఎందుకు ఎత్తివేయలేదన్నారు. మీరంతా జాగ్రత్తగా అడిగితే ప్రభుత్వమూ జాగ్రత్తగా నడుపుతారు. ప్రజలు కోరినందువల్ల పూర్తి మద్యనిషేధం పెట్టాము. అంగుళల్ల మగవాళ్లు సంతోషించరుగాని ఆడవాళ్లు సంతోషిస్తారు. 1938 లో అడిగినప్పుడు హోసూరులో ఆడవాళ్ళంతా రాజగోపాలాచారిగారి పేరు చెప్పుకొని దీపం పెట్టి దణ్ణం పెడుతున్నామన్నారు. ఇప్పుడు సుఖంగా ఉన్నారు. నాల్గు మాసాల్లోరు 40 లు నిలవచేశారు. గడ్డిఇల్లు మార్చి పెంకుటిల్లు వేసుకున్నారు. కుండలలో నీటి చలువకొనుక్కున్నారు. క్రిందపడుకునేవాళ్లు మంచం కొనుక్కున్నారు. ఇల్లులేనివాళ్లు స్థలం కొనుక్కున్నారు. పిల్లల పెళ్లిచేసుకున్నారు యాపత్తు చేరి ఇల్లాగేఉన్నది. ఒక్క మగాళ్లకే ఏడ్పు. ఏమిరా అంటే ఏడ్పు [illegible] చచ్చినవిడ్డ తెలుపుకు నే ఏడుపు [illegible] కల్లుకుండ తెలదుపుంటే. వాకికి ఏడ్పువస్తుంది. గాంధీగారు చెప్పిన సంపూర్ణ మద్యనిషేధం అమలుచేసిన ప్రభుత్వాలు అభినందిస్తున్నాను. 17 కోట్లు ఆదాయం నష్టం. ఇంత నష్టంవచ్చినా, కల్లు తీసివేశారు. ఆలస్యమైనా ఆగస్టు 15 వరకు కాలేజీలు, ఎల్లా ఉన్నాయో ఇప్పుడూ సెక్రటేరియట్, కోర్టులు, కౌన్సిళ్లు, కాలేజీలు అల్లాగే నడుస్తున్నాయి. ఈ మూడింటివల్ల గవర్నమెంటువారు తమ ఆధిపత్యాన్ని స్థాపించారు. ప్రజలమనస్సును లాక్కున్నారు. అందులోఉన్నవిద్య న్యాయం, చర్చ ఇంగ్లీషు రాజ్యానికి అనుకూలంగాని, మనదేశానికి అనుకూలంగాలేవు. కాబట్టి అది మారే సరికి అత్తింటికి కోడలువెళ్ళిన మాదిరిగా పద్ధతులన్నీ మార్చుకోవాలి. ఇదేమీ సామ్య. మీరంతా అశ్రద్ధగాను అజాగ్రత్తగాను ఉంటే మంత్రివర్గాలు అల్లాగేఉంటాయి. ఏవిద్య జాత్యభివృద్ధికరమో అదికావాలని మీరు చెప్పాలి. మూడోసారం వదివాక 100 కి 80 మందిని పైకి పోనివ్వరాదు. ఎక్స్ వేంచి ఎంప్లాయ్‌మెంటు అన్నవి మిలిటరివాళ్లకు ఉన్నవి. అక్కడ నక్కని విద్యలు చెబుతున్నారు. అల్లాంటి విద్యలు జనం అందరికీ చెప్పాలి. చేతిపనులు చెపితేగాని ప్రజకు లాభంలేదు. ఫ్యాక్టరీలవల్ల చెప్పడానికి చాలాకాలం పడుతుంది. ఆ తర్వాత కూడా అందరికీ పనిఉండదు. వెంటనే సృష్టిచెయ్యాలి. అప్పుడు గ్రామంలో పనులు లేవనే మాట ఉండదు. బట్టలేదని బట్టలేదని మీరు గోలపడతారు. ఎక్కడనుంచి వస్తుంది? ఆకాశంలోంచి వస్తుందా? అరణ్యంలోంచి వస్తుందా? దేనిగానీ? నూలుపడుక్కుంటే బట్టవస్తుంది. ఏకులోంచి నూలు దూదిలోంచి ఏకు వస్తుంది. ఏకు ప్రత్తిలోంచి వస్తుంది. ప్రత్తి కావలసినంత నిల్వలోవుంది. ఇంట్లో బియ్యం ఉన్నయి ఇంకా విడవడు. (నవ్వు) అన్నం ఎల్లావస్తుంది. అందువల్ల మీ ఆక్షేపణలో అర్థంలేదు. గాంధీగారు నర్రివాడా? స్వరాజ్యం రాకుండా చచ్చిపోతే అల్లా అనవచ్చు. అతనే స్వరాజ్యం తెచ్చాడే ఏ ఆయుధం, లేకుండా, బ్రిటిషువాళ్ల దగ్గిర అన్ని ధిరంగులు ఉన్నా స్వరాజ్యంసంపాయించాడే. అది మ్యూక అయినా ఆయన తెచ్చిన స్వరాజ్యాన్ని సార్థకం చేసుకోవాలి. క్వీన్ పేరికళాశాలలో పిల్లలు పడికినమాటలతో పిల్లలకు బట్టలు కుట్టించారు, ఎంత సంతోషం? దొడ్లోపండిన కూరపంరుకున్నంత సంతోషంగా ఉంది. ఇంట్లో పండిన ఇడ్లీకన్న బయట అప్పం రుచిగా ఉంటుందా? ఉండదు మీబట్టలు ఒకసారి మాచుకోండి బాగా మెరుస్తున్నాయి మీరు ఇంగ్లీషువారి బట్ట లేకట్టుకుంటూ మనిషిపథంచేస్తున్నారు వాళ్ల పొట్టలు నింపుతూంటున్నారు. అలా గ్రామాల్లో ఉన్న మీ పేనట్లిళ్ళు, బంగళాలు నాశనం కావాలంటున్నారు. కాబట్టి గాంధీగారి మాటవినండి విద్య మారాలి న్యాయంమారాలి కోర్టులు నశించి అక్కడ సర్వం మాళాలైంది సత్యం వస్త్రమంటే ధారాళంగా ప్రమాణంచేస్తాడు. బోనులోంచి దిగితే నిజం మరుతాడు. అప్పుడు అడిగిన అర్థం అప్పుడు పెట్టేం పిల్లలూ ఉన్నారంటారు.

చెబుతాడు. అక్కడ ఎందుకంటే అది కోర్టుకదండీ అంటాడు. లాయరు లో ఎంగ్ అనే పజ్జి పల్యాంకావాలంటే దేవుడికి వెళ్లమన్నాడు కోయంబత్తూరు సర్కి పనిగోళాలు ఉన్నాయి. అక్కడే ఒక ఉపాధ్యాయ ఒక అయ్యగారు ఉన్నాడు. ఆ మనవడగ్గిర భక్తి చదివితే ఆయన ఇంట్లో ఉదాహరణ చెప్పాడు. ఒక ప్రతిజ్ఞాదస్తావేజుపై సంతకాలు పెట్టుకొని కోర్టు బోనులో పడుపాకొమ్మన్నాడు. అది దిగి చ్చి పస్తావేజు చించేస్తా అన్నాడు కాని జడ్జి అడిగితే బయటకు వచ్చి అబద్ధం చెప్పవని ప్రతివాదినన్నాడు. ఉద్యోగంగతులు పెత్తందార్లు సంచాయితీ నెప్పాలి ఈ ఇంటిమీద నీరు ఆ చూరుమీదకు వెళ్లకూడదంటే గ్రామం వారికి తెలుసు గ్రామంలో న్యాయంజరగాలి ఇప్పటి న్యాయస్థానాలకు నాల్గు చోట్లు ఉన్నాయి. న్యాయం అనేది యత్నించిస్తుంది అదిప్రియం, దూరం, అవుతోంది గ్రామంలోఉంటే నవకగాను ఖర్చులేకుండానూ దగ్గిరగా ఉంటుంది 100.కి 93 కేసుల్లో లాపాయింట్లు లేవు. డిక్రీవచ్చినా ఎన్ని అమల్లోకి వస్తున్నాయో చెప్పవచ్చు 22.2% లోపల మాత్రమే. క్రిందటేడాది అయినవి గూడాకలుపుకొని ఆ సంఖ్య మొన్న ఒకచోటికి వెళ్లినప్పుడు ఒక జిల్లా జడ్జీగారు ఆశ్చర్యం పెలిబుచ్చాడు ఆ సంగతికి 25% కన్న తర్వాత డిక్రీలు నాలుక గీసుకొనేందుకు తప్ప పనికి రావడంలేదు. ఈ కోర్టు పద్ధతి మారాలి. శాసనసభల్లో ఇంగ్లీషు వచ్చినవాళ్ల ఆధ్వర్యం పోవాలి. కామరాజనాడారుకు బాగా తెలుసుగాని, అల్లాంటి ప్రయోజకుడికి ఈ శాసనసభలో స్థానంలేదు. ఆయన ప్రతిభ గ్రామంలో ఎంత ఉపయోగంగా ఉన్నా లాభంలేదు.

భాషారాష్ట్రాలు గ్రామస్థుడికి పరిపాలనలో సరిగా పని చెయ్యడానికి మనం కృషి చెయ్యాలి. దక్షిణాదికి నే వెళ్లినప్పుడు ఆంధ్రరాష్ట్రానికి నీకెందు కంత తొందర అన్నారు. తమిళరాష్ట్రం కోసం మీ రెందుకు తొందర పడరన్నారు. ఇంకా అంధ్ర భాషలో పరిపాలనసాగాలని మీకోర్కె. అంచేత మీరు అడగడం లేదు. మా గ్రామస్థులు పరిపాలన చెయ్యాలని మా కోర్కె ఎలాఅయినా నాల్గు మంత్రులు ఒక స్పీకరు లాకోర్కెలం. అదికాదు కావలసింది. ఇప్పుడు తమిళులే తమిళరాష్ట్రం అడుగుతున్నారు. గ్రామాలరాజ్యం వచ్చేకాలం వచ్చింది. కార్మికులు కర్షకులు రాజ్యం చేసే రోజులు వచ్చినయి. పంటలు ఉత్పత్తి చేసేవి గ్రామాలు. ప్రజకు సేవ చేసేవి పట్నాలు. వాళ్ల ఆహారం పిల్ల సేవ కావాలి. రెండూ బాగా చెయ్యాలి. ప్రజలయొక్క రాజ్యం, ప్రజలకొరకు రాజ్యం ప్రజల రాజ్యం స్వరాజ్యం యొక్క కొరకు, ప్రధానం గాదు. జనం ప్రధానం. రాష్ట్రీయ స్వాతంత్ర్యంలో తిన్నగా జరక్కపోతే పరరాజ్యం అవుతుందిగాని స్వరాజ్యం కాదు

ప్రతివాడూ తనే రాజే అనుకోవాలి. సంఘం మూడు పద్ధతులు నడుస్తోంది గవర్నమెంటులో పదిమందీ చెప్పే అభిప్రాయం మన మనస్సాక్షి. గవర్నమెంటు లాపసుబలం. తప్పుచేస్తే పోలీసులు వెంటనే శిక్షిస్తారు. శరీర శిక్షుభయంవల్ల చట్టం నడుస్తోంది నల్గురు మోహాన ఉమ్మేస్తారని ప్రజాభిప్రాయానికి భయపడుతున్నారు. ఏది ఎల్లా ఉన్నా మన మనస్సాక్షి ప్రకారం నడవాలని గాంధీలాంటివాడికి తోస్తుంది. మొదటిలాశరీరానికి, రెండోది బుద్ధికి, మూడోది ఆత్మకు సంబంధించింది ఇటువంటి రాజ్యం స్థాపించాలని గాంధీగారి అభిలాష గాంధీగారు చచ్చిపోయారే ఆయనపేర 30 వ తేది స్మారకనిధి సభలు ఏర్పాటు చేస్తున్నారు. నన్ను గాంధీశిష్యుడవనీ సన్మానపత్రాలలో పొగడారు. జనాన్ని చీరకట్టుకున్నవాళ్లు, విదేశీవ్యాపారస్థులే ఆపని చేస్తున్నారు. చెప్పేదాంట్లోజాగ్రత్తగా ఉండాలి. ఆజాగ్రత్తఉంటేఇంట్లో దొంగపడతాడు ప్రభుత్వమూ అంతే. ఇవాళ 144 వ సెక్షన్ పెట్టి సభనిషేధించరనుకోండి. మీరు తీసెయ్యమంటే తీసేస్తారు. ఇదే స్వరాజ్యానికి పరరాజ్యానికి తేడా. అప్పుడు బాగా పరిపాలన జరిగింది. అది సురాజ్యం. మంచి పరిపాలన. 1906 కాంప్‌బెల్ నుంచి రాజ్యంకన్న స్వరాజ్యం మంచిదన్నారు. ఇప్పుడు స్వరాజ్యం వచ్చాక సురాజ్యం కోసం యత్నించాలి.

సభకు ఆలస్యంగా వచ్చిఉండకపోతే బాగుండేది అని ఒకరు వ్రాయగా నిజమేనని అందుకు కారణం చాలాచోట్లకు నెళ్లవలసి రావడమేనని పట్టాభిగారన్నారు.

గాంధీనిధి

గాంధినిధిగూర్చి డాక్టరుగారు ఇల్లా అన్నారు. ఆంధ్రదేశం ఎప్పుడూ ఇంత హీనంగా లేదు 1921 లో 6 లక్షలు వసూలు చేశాం. 29 లో 2 3/4 కోటి అయిచ్చాం. సాంబయూర్తిగారొక్కరు కస్తూరిబా నిధికి 6 లక్షలు వసూలు చేసి ఇచ్చారు. ఇప్పుడు అన్యాయమైపోయింది వసూలు చేసేవారి తప్పేగాని ఇంకోరిది గారు. సాంబయూర్తిగారికి స్తే ఆరు వారాల్లో ఆరు లక్షలు ఇస్తారని ఆశ. గాంధీ నిధికి అందరు శక్త్యానుసారం విరాళాలు ఇవ్వాలన్నారు

రేషనింగు అమలు

జనవరి 25 తే నుండి మదరాసు రేషనింగు విశాఖపట్నంజిల్లాలో విశాఖ, అనకాపల్లి, చీమ్లిపట్నం, విజయనగరం, మునిసిపాలిటీలందును, రామ్నాడు జిల్లా మునిసిపాలిటీలందు అమలుజరుగునని ప్రభుత్వంవారు ప్రకటించిరి

సిజాంలైత్వే పనివారి సమ్మె

హైద్రాబాద్-సికిందరాబాద్ రాకపోకలకు ఆటంకం

(స్వకీయ విలేఖరి)

సికందరాబాద్, జనవరి 27 నిజాం సంస్థాన రైల్వేకు చెందిన లాల్‌గుడా వర్క్‌షాపులో పనిచేసేవారూ, ఇంజను డ్రయివర్లూ, క్లీనర్లూ, పాయింట్సుమెన్ మొదలయినవారూ మొత్తం సుమారు 4,500 మంది నిన్న ఉదయంనుండీ చేయుచున్నారు. సమ్మె నేడుకూడ జరుగుచున్నది. ఈ రోజు ఉదయంనుండీ రోడ్లు రవాణాశాఖకు చెందిన డ్రయివర్లూ కండక్టర్లూకూడ సమ్మె ప్రారంభించిరి.

ఇందుమూలమున హైదరాబాదు, సికందరాబాదులమధ్య రాకపోకలకు చాల ఇబ్బంది కలుగుచున్నది.

నేడు వర్క్‌షాపు కాపలాకు మిలిటరీకూడ పంపిరి

మిలిటరీ గన్నరు డె. ఎల్. చౌదరి జనరల్ మానేజరు జగత్సింగ్ ఇత్యాది అధికారులతో నేడుదయము వర్క్‌షాపు వద్దకు వెళ్లిమాసిరి. బ్రిగ్‌డీర్ వర్మ కార్మికులెల్లరు పనిలోచేరి తగాదా అంశములను అధికారులతో చర్చించి పరిష్కరించుకోమని సమ్మెదారుల నుద్దేశించి చెప్పెను. కాని ఫలితి మేమియు లేకపాయెను.

లోకో సూపరింటెండెంటుఆఫీసు కెదురుగ నిరసనదీక్ష సాగించుచున్న కులకర్ణిని నేడుదయము పోలీసులు వేరొకచోటికి తీసుకుపోయిరి.

ఇందువల్ల నిన్నను సికిందరాబాదునుండి విజయవాడ, మన్మాడ్, వాడి, ద్రోణాచలం వెళ్ళేరైళ్లు, స్థానికంగా బొల్లారం, కాచిగూడా, వరంగల్లు వెళ్ళేరైళ్లూ నుద్దు రైళ్లు అన్ని నిలిచిపోయినవి. విజయవాడ నుండి వాడి పోయే ఎక్స్‌ప్రెస్‌మాత్రం, సాయంత్రం 5-30 కు బయలుదేరవలసినది, రాత్రి 8 గంకు బయలుదేరి వెళ్ళును.

కాశీనాథ్ కులకర్ణి అను ఇంజను క్లీనరును, మరి కొందరిని అధికారులు, పోయిన ప్రభుత్వ హయాములో ఒక సమయంలు పాల్గొన్నందుకు, ఉద్యోగములనుండి తొలగించిరని, వారికి తిరిగి ఉద్యోగములివ్వనందున కులకర్ణి ఆదివారము రాత్రి నుండి నిరశనవ్రతము చేయుచుండెనని, అతనియెడ, తోటివారియెడ సానుభూతి సూచకముగ ఈ సమ్మె ప్రారంభమయిందని తెలిపినది

నిన్న ఉదయము సమ్మెదారులు కొందరు ఇంజన్లను షెడ్డులనుండి బయటకు తీయనీయకుండా రైలుపట్టాలపై కూర్చొనిరి, ఒక ఉద్యోగిపై కొందరుసమ్మెదారులు దౌర్జన్యముచేసినందున, వర్క్‌షాపులో పలా బయటా పోలీసు బందోబస్తు చేయబడెను.

నిన్న జనరల్ మానేజరు టియం జగ్‌త్యాని లోకో అధికారులతో పరిస్థితినిగూర్చి చర్చించెను. సంస్థాన రాకపోకల పరిపాలన శాఖ మిలిటరీ గవర్నరు అధీనమునే ఉన్నందువలన ఎప్పటి కప్పుడు పరిస్థితి ఆయనకు తెలియచేయబడుచుండెను.

రైల్వే ఉద్యోగుల సంఘ కార్యదర్శి ఒక ప్రకటనచేయుచు, సమ్మె చేయుచున్నవారు సంఘవాయకులతో సంప్రతించకుండానే సమ్మె ప్రారంభించిరని, కనుక ఈసమ్మెకుగాని, కులకర్ణి నిరాహారదీక్షకుగాని సంఘము బాధ్యత ఏమీలేదని వెల్లడించెను.

సమ్మెదారుల సంఖ్య అంతకంతకు హెచ్చుచున్నది. జిల్లాలలోకూడా సమ్మె ప్రారంభమైనట్లు తెలిసినది

కిద్వాయిక్తి తంతితపాలాశాఖ ఉద్యోగుల విజ్ఞప్తి

గత మార్చి 1 నుండి సెప్టెంబరు 17 వరకు హైదరాబాద్‌లో పనిచేసిన తంతి తపాలాశాఖ ఉద్యోగులందరికి వేతనముల జీతము పరిహారబోనస్‌గా ఇప్పించవలెనని హైదరాబాదు తంతి తపాలాశాఖ ఉద్యోగుల సంఘమువారు ఈనెల 23 న భారత ప్రభుత్వ కమ్యూనికేషన్సుమంత్రి రఫీ అహ్మద్ కిద్వాయి ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనను సందర్శించి విజ్ఞప్తి చేసుకొనిరి. గత ఆగస్టు 1 నుంచి పౌరపరిపాలకులు ధరలు తగ్గినవని నిర్ణయించుటకూ పరిమితులో నూటికి 40 వంతుకు పదోన్నతియిన మొత్తమును భత్యముగ ఇవ్వవలెననికూడ వారుకోరిరి. వారు ఉపయోగించిన కాలములో అనుభవించిన కష్టములప్పట్టియును, ధరల పెరుగుదలయనుటను ఇట్లు కోరుచున్నట్లు తెలిపిరి కిద్వాయిగారు తాము ఢిల్లీ వెళ్లినతర్వాత ఈవిషయమై కృషిచేయదనని తెలిపిరట.

బస్సుకార్మికుల సమ్మె పరిస్థితి

చెన్నపట్నం, జనవరి 27: బస్సు కార్మికుల సమ్మె నేడుకూడా (నాలుగవ రోజు) సాగుచున్నది పోలీసులచే బస్సులు నడిపించుచున్నారు. నేడు 200 బస్సులు నడుచుచున్నవి. పర్సెంట్ థామస్ హాంట్ మొదలగు మార్గములలో యస్. ఐ. టి. కంపెనీ బస్సు కార్మికులు రెండురోజుల సమ్మె అనంతరం నేడు తిరిగి పనిలో చేరినారు.

బస్సు కార్మికుల సంఘంతరఫున జీవానంతరం మొదలగు ఏడుగురి రాయబారవర్గం నేడు ర

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. & ఎస్. బి. రైల్వేల గ్రెయిన్ షాపురుకులు సప్లయి చేయుటకు టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. & ఎస్. బి. రైల్వేల గ్రెయిన్ షాపులకు, సరుకులు సప్లయి చేయుట గురించి యీ నెల 22-వ తేదీన ప్రకటింపబడిన టెండరు నోటీసులో 3-వ పేరాయందు 2, 3 ఉయిటములు వరుసగా మినప పప్పు, పెసర పప్పు అని చదువుకొనవలెను. 4-వ అయిటము 'ఉప్పు' తీసివేయవలెను.

ఎం. & ఎస్.ఎం. రైల్వే, పార్కు టౌను, మద్రాసు. 25-1-1949.

చేర్మన్, జాయింట్ పర్చేజింగ్ బోర్డు ఎం. & ఎస్. ఎం; ఎస్.బి. & బి. ఎస్. రైల్వేలు

జవాబు నోటీసు

శ్రీ ఎస్. ఎస్. సుందరేశ అయ్యర్, ఈపత్రికలో 24-11-1948 తేదీన ఒక నోటీసు ప్రకటించి యున్నారు. అందులో అనేక విషయములు ఎంతో అబద్ధములు, ద్వేషముతో కూడిన ఆరోపణలు అయియున్నవి. సదరు ఆరోపణలన్నియు యథార్థములు కావు. ఆ అబద్ధపు నోటీసును చూచి ఈ పత్రికా పాఠకులు లంచపు మోసపోవుదురని కోరుచున్నాను. అటువంటి అబద్ధములకు కారణభూతులైన వారిపైన నేను తగిన చర్య తీసుకొందును. అట్టి అబద్ధపు నోటీసుల గురించి జాగ్రతగ నుండవలసినదిగా కోరుచున్నాను.

(సం) చిన్నతాయ్ వరప్ప పిళ్లై రెడ్డి, నల్లూరు అగ్రహారం.

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్

అక్టోబరి 1948 సంవత్సరపు ఇండియన్ కంపెనీస్ ఆక్టు విషయములోను, మద్రాసులోని యునైటెడ్ ఫిలింసు లి॥ విషయములోను.

ఓ. పి. నెం 16 ఆఫ్ 1949.

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, పై కంపెనీ వైండింగ్ అప్ చేయుటకు 1948 ఇండియన్ కంపెనీస్ ఆక్టు 162-వ సెక్షను క్రింద 1949-వ సం॥ జనవరి 18-వ తేదీన జనాబ్ కే. పి. సాహుల్ హమీద్ గారిచే ఒక పిటీషను దాఖలుచేయబడగా, దరు పిటీషను 1949-వ సం॥ ఫిబ్రవరి 28-వ తేదీన ఛేంబర్సులో కోర్టున జరుపు జడ్జీగారి యెదుట విచారింపబడునట్లు డైరెక్టు చేయబడియున్నది. పిటీషనులో కోరబడిన మాదిరి ఉత్తరువు చేయుటకు ఎవరైనను బలపరచదలచి, గాని ప్రతిఘటింపదలచి గాని యున్నయెడల, వారు, విచారణ సమయమున స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరు కావలెను. పిటీషనుకారు కావలసినవారు దరు సంతకముదారు నిర్ణీతి గుసుము లిల్లించి పొందవచ్చును.

(సం) సి. ఆర్. పట్టాభిరామన్ & ఆర్. రామసుబ్బ అయ్యర్, పిటీషనరు అడ్వకేట్లు, నెం. X హైకోర్టు ఛేంబర్సు, మద్రాసు. మద్రాసు, 1949 జనవరి 20.

నోటు: సదరు పిటీషను విచారణ సమయమున హాజరు కాదలచువారు, తామావిధముగ చేయదలచినట్లు పైన తెలిపినవారికి ఒక నోటీసు అందజేయవలెను. లేదా పోస్టులో పంపవలెను. సదరు నోటీసులో సదరు వ్యక్తిపేరు, అడ్రసు పరం అయినచో. పరం పేరు అడ్రసు వ్రాసి సదరు వ్యక్తిగారు పరం గాని వారి దాఖలా అడ్వకేటు గారు సంతకముచేసి నోటీసు 26-2-1949 తేదీ మధ్యాహ్నము 3 గంటలకు మించకుండ పైన తెలిపినవారికి చేరులాగున అందచేయవలెను. లేదా పోస్టులో పంపవలెను.

మూర్ఛ, అపస్మారము

త్రివేణిఖాల మూలికను వాసన చూచుటలోనుండి ఒక నల్ల నిత్రిమి వచ్చి బైటపడును. వ్యాధి దూరమగును. దాఖలు యింగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాయవలెను

BRAHMACHARI G. DAS,
Sri Sidh Brahmacharya, Sewa Ashram,
P. O Karwi (Banda) U P.

చీరాకా?
మీకు చీరాకుగాదంటే మీలివరు మందగొడిగా ఉండి యుండవచ్చు
కార్టర్సు
మాత్రలు సేవించండి
నిశ్చయంగా గుణం కలుగుతుంది.. ఎరటి వ్యాపారి తంటవి.

"కామన్వెల్తులో ఉన్నందున మన స్వతంత్ర ప్రతిపత్తికి భంగంలేదు"

భారతదేశ విదేశాంగవిధానాన్ని సమర్థిస్తూ ప్రధానమంత్రి నెహ్రూ విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 26: "భారతదేశానికి లభించినస్వాతంత్ర్యం సంపూర్ణమైనది కాదనీ, బ్రిటిషు కామన్వెల్తుతో ఈ దేశం ఇంకా కట్టివేయబడిఉన్నదనీ, కొందరు భావిస్తున్నారు. ఇప్పుడు దేశస్వాతంత్ర్యం ఏవిధంగానూ పరిమితం కాలేదని నేను భావిస్తున్నాను. ఏది ఎట్లా ఉన్నా, భారతదేశం త్వరలోనే రిపబ్లిక్‌గా ప్రకటింపబడును గనుక ఆ విషయమై ఎటువంటి సందేహమూ ఉండ నవసరంలేదు.

"కామన్వెల్తుతో ఇండియాకు ఉండగల సంబంధాలను గురించి రాజ్యాంగ పరిషత్తులోనూ, జయపూర్ కాంగ్రెసు సమావేశంలోనూ, అనేక ఇతర సందర్భాలలోనూ చర్చించబడినది. విదేశాలతో ఇండియాకు ఉండే సంబంధాలు మనస్వేచ్ఛకు ఎప్పుడూ విఘ్నంకలిగించకూడదనీ, విదేశ సంబంధాలన్నీ సర్వసమాన ప్రాయాలోనే ఉండవలెననీ అన్ని సందర్భాలలోనూ నిర్ణయించబడినది. ఈ నిర్ణయాన్నే భారతప్రభుత్వం అనుసరించగలదు. అంతర్జాతీయ రాజకీయాలలోకూడా భారతదేశం సంపూర్ణ స్వతంత్ర పంథానే అనుసరిస్తున్నది." అని భారతప్రధాని పండిత నెహ్రూ నేడిచ్చట 'సంస్మరణ దినోత్సవ' (జనవరి 26) సందర్భంలో జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించెను.

ప్రపంచ రాజకీయాలలో ఇండియా ప్రాధాన్యతను వివరిస్తూ "ప్రపంచాన్నంతా తన ఆశయముల ననుసరించునట్లు చేయగలశక్తి ఇప్పుడు భారతదేశానికి లేదు. ప్రపంచ రాజకీయాలలో ప్రముఖ పాత్రను వహించదలచుకుంటే ఇండియా తగిన బలమును సంపాదించవలెను. మన దేశంలో మనం బలంగా ఉంటే, విదేశీవ్యవహారాలలోకూడా బలంగా ఉండవచ్చును. ఇంటగెలిచినప్పుడే రచ్చగెలవగలం. అయినప్పటికీ, ప్రస్తుత బలహీన పరిస్థితులలోనే ఇండియాకు ప్రపంచ రాజకీయాలలో గల ప్రాముఖ్యత మరువరానిది." అని ఆయన హెచ్చరించెను.

పండిత నెహ్రూ ఈక్రింది విధముగా వివరించెను. "కామన్వెల్తు దేశాలతోకానీ మరి యితర దేశాలతో కానీ ఇండియాకు ఉండే సంబంధాలు ఏవిధముగానూ దాని స్వేచ్ఛకు ఆటంకంకలిగించరాదనీ, విదేశాలతో ఉండే సంబంధాలన్నీ సమానస్థాయితో ఉండవలెననీ జయపూర్ కాంగ్రెసుచేసిన నిర్ణయాన్నే భారత ప్రభుత్వం అనుసరించగలదు. ఈవైఖరిని సోషలిస్టు పార్టీ విమర్శిస్తున్నది. ప్రపంచ యుద్ధం వచ్చేట్లయితే ఇండియా ఏదో ఒక పక్షంలో చేరగలదని నేను అధినివేశ ప్రధానుల సమావేశం (లండన్) మాట యిచ్చి వచ్చినట్లు వారిలో కొందరు విమర్శిస్తున్నారు. ఇండియా, మొదటినుంచీ అతి స్వతంత్రమైన విదేశాంగ విధానాన్నే అనుసరిస్తున్నది కాని, బలంగల రాజ్యాలను చూసి భయపడటంకానీ, వాటి ప్రాపకం కొరకు పాకులాడటంకానీ ఎన్నడూ చేయలేదు. సమానస్థాయాలో ఇతర దేశాలతో సంబంధాలు పెట్టుకొనటంలో తప్పేమీ నాకు కనిపించటంలేదు. ఒక దేశంతో మిత్రత్వపు ఒడంబడికను చేసుకున్నంత మాత్రాన అది మన స్వతంత్రహోదాకు విఘ్నము కలిగించ కలుగుతుందని నేను అనుకొనను

విదేశాంగనీతి

ప్రపంచ రాజకీయాలలో ఇండియా మొదటినుంచీ స్వతంత్ర పంథానే అనుసరిస్తున్నది. ఏ సందర్భంలోనూ ఇండియా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ఆటంకం కలగలేదు. రాజకీయ మూలాలతోనూ, తదితర మూలాలతోనూ చేరకుండా, నాకైతే నంతవరకూ ప్రపంచదేశాలన్నిటితోనూ సహకరించటమే ఇండియా విదేశాంగ విధానానికి మూలసూత్రంగా వున్నది. అంతేకాదు, ప్రపంచ సంఘర్షణకు అవకాశమిచ్చే ప్రతిష్టంభనలను సాధ్యమైనంతవరకు తప్పించుటకే ఇండియా తన పలుకుబడిని వినియోగిస్తున్నది. మిగిలిన దేశాలన్నీ తనమార్గం అనుసరించేట్లు చేసే శక్తి ఇండియాకులేదు. కాబట్టి ప్రపంచ రాజకీయాలలో ప్రముఖపాత్ర వహించగోరితే ఇండియా బలం సంపాదించక తప్పదు. స్వదేశంలో మనకు ఉండే బలమే విదేశ రాజకీయాలలో ప్రతిఫలించగలదు.

ప్రపంచ రాజకీయాలలో స్వతంత్ర పంథానే అనుసరిస్తున్నప్పటికీ "నన్ను ముట్టుకోకు" అన్న ఏకాకి తత్వాన్ని అనుసరించటం ఇండియాకు సాధ్యపడదు. భారతదేశం లేని తీసుకునే దర్యలన్నిటిలోనూ, మిగిలిన ప్రపంచపు విధానాన్ని కూడా పరిగణించవలసి వుంటుంది ఇండోనీషియా విషయమై ఢిల్లీలో జరిగిన సమావేశాన్ని ఈ విషయమై ఉదాహరణకు తీసుకోవచ్చును. ఇతర దేశాల ప్రాపకం సంపాదించుకొనుటకుగానీ, వాటిని దూరి భయపడిగానీ ఇండియా ఏమీ చేయదని అని ఋజువు చేస్తున్నది సమావేశంలో పాల్గొన్న ఏ దేశపు విదేశాంగ విధానాన్ని కూడా మనం అసహనరించలేదు. కాబట్టి మన దేశం రిపబ్లిక్ అయినప్పుడు మన స్వాతంత్ర్యం మరింత దృఢపడగలదు.

డచ్చి విమానాలకు ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాల నిషేధం

హేగ్, జనవరి 26: ఇండోనీషియాలో డచ్చి ప్రభుత్వము సాగించుచున్న పైనికచర్యలకు అగ్రికేపణగా ఇండియా లోనూ, పాకిస్తానులోనూ డచ్చి విమానాలు దిగకూడదని యీ 2 ప్రభుత్వములు నిషేధించెను. ఈరీతిగా నిషేధించుట అంతర్జాతీయ విమాన రహదారి ఒడంబడికకు విరుద్ధమని పోలెండ్ ప్రభుత్వపు రహదారి శాఖామంత్రి స్పిజ్జెను నేడు చెప్పెను ఈరీతిగా డచ్చి విమానాలు తమ దేశములో దిగకూడదని ఇండియా పాకిస్తాను ప్రభుత్వములు నిషేధించుటవల్ల డచ్చి ప్రభుత్వమునకు కలిగెడి నష్టమునకు ఇండియా పాకిస్తాను ప్రభుత్వములు జవాబుదారిగా భావించలవలయునా అక్కరలేదా అను విషయమై డచ్చి ప్రభుత్వము ఆలోచించుచున్నదనిరి. సింహళ ప్రభుత్వము కూడా డచ్చి విమానములు సింహళములో దిగకూడదని నిషేధించెను.

కాని డచ్చివిమానాలు కొత్త మార్గము మీదుగా హాలెండునుంచి బటేవియాకు పోవున్నవి. ఖార్టూము, రియూనియన్ దీవి, పడాంగ్ మీదుగా బటేవియాకు 4½ దినములుపట్టును. మొదటి సారి యీ మార్గముమీదుగా డచ్చివిమానాలు నడుపబడెను. ఈమార్గముగా వారానికి 3 స్థాయిలు రవాణాదారి సాగించబడును. అరాబియాలోని షార్జా మీదుగా బాంకాకు వెళ్లి అచ్చటి నుండి బటేవియాకు పోవును. బటేవియా నుండి తిరిగి వచ్చునప్పుడు కెయిరో మీదుగా పోవును.

రిపబ్లికన్ గెరిల్లాల తిరుగుబాటు

ఇండొనీషియాలో యుద్ధపరిస్థితి

బటేవియా, జనవరి 26. మరియొక వారములో తూర్పుజావాలో గెరిల్లాల యుద్ధజ్వాలలు చెలరేగునని బటేవియాలోని రిపబ్లికను ప్రతినిధి ఒకడు చెప్పుచు, రిపబ్లికను సేనలు చెదరిపోయెననిన్నీ, అవి పమైక్యపోరాటము సాగించలేనిన్నీ డచ్చివారు చేసిన ప్రకటన అసత్యమనుచున్నాడు.

రిపబ్లికను సేనలలో అతి బలిష్టమైన సిలివాంగీదళము పదిరోజుల నుండియు సంఘర్షణబలముతో తమస్వస్థానము నాక్రమించియున్నవట. నూరు లక్షలమంది రిపబ్లికను సైనికులు జావా అంతట ఉన్నారట. 1947 లో డచ్చివారు సాగించిన మొదటి పోలీసుచర్యకు పూర్వము తమ అధీనములోనుండిన ప్రాంతములను వీరు తిరిగి ఆక్రమించుకొన్నారట

సూర్యుని మచ్చలవలన రేడియో ప్రసారము నకు దెబ్బ

లండను, జనవరి 26: ఉత్తర ధ్రువ ప్రాంతమున ఆరోరాబొరియాలిస్ కాంతికి సూర్యునిమచ్చలలో ఇటీవల కనుపించిన "మచ్చలు" తోడయి, రేడియో ప్రసారములకును, తంతి ప్రసారములకును కూడ అనేక ప్రాంతముల పెద్దదెబ్బ తగిలెను. దీనిమూలమున వార్తాసంస్థలవారు వార్తలు అందించుటకు అగచాట్లు పడుచున్నారు. ఈచిక్కులు రెండు మూడు రోజులు అంతపచ్చునట.

"లాంగ్ వేవ్" రేడియో ప్రసారములకన్న "షార్ట్ వేవ్" ప్రసారము చాలా ఎక్కువగా దెబ్బతిన్నది. తూర్పు యూరపు, అమెరికా, ఆస్ట్రేలియా, ఇండియాలనుండి చేయు "షార్ట్ వేవ్" ప్రసారము పూర్తిగా దెబ్బతిన్నది.

గాంధీ హత్యకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి

ఆచార్య కృపలాని ఉద్బోధ

కలకత్తా, జనవరి 26 భారతీయులు గాంధీమహాత్ముడు సూచించిన నిర్మాణాత్మక కార్యక్రమాన్ని నిర్వర్తించి ఆయను హత్యచేసిన పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవలెనని ఆచార్య కృపలాని నేడిక్కడ విజ్ఞప్తిచేసెను

సంస్మరణదినోత్సవసందర్భమున ఆచార్య కృపలాని ఈవిధంగా ఉపన్యసించెను.

"గాంధీగారిహత్యతో తమ ఆరాధ్యదైవమని పైకి చెబుతూ యవమానపర్చులను ఆదరణలో పెట్టకపోవుట శోచనీయం. ఆయన బోధనలను అపేక్షించని వారికి ఆయన పేరును నోటితో ఉచ్చరించే అర్హతలేదు. ఈనాడు అనేకమంది ప్రముఖులు మంత్రులు పదవులకోసమూ ఎంపికలకుగాయ వారు పదవులకోసమూ ఎంపికలకుగాయ మాతృదేశ సౌభాగ్యాన్ని ఉపేక్షించుచున్నారు ప్రజల దారిద్ర్యానికి గాంధీజీ నిర్మాణాత్మక కార్యక్రమమే తరణోపాయం ప్రజల చారిత్రియను సంఘటించగానికికూడా ఇది ఉపకరించగలదు. గాంధీ మహాత్ముని హత్య భారతజాతి చరిత్రానికి మాయనికళంకం మనం ఈ ఘోరపాతకానికి ఇకనైనా ప్రాయశ్చిత్తంచేసుకోవాలి.

గవర్నర్ జనరల్ రాజాజీ విందు

న్యూఢిల్లీ, జనవరి 26 సంస్మరణ దినోత్సవ సందర్భమున భారత గవర్నరు జనరల్ రాజాగోపాలాచారిగారు, నేడు ప్రభుత్వభవనంలో విందు సన్మాన మేర్పాటు చేసిరి. ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ మంత్రులు, విదేశరాయబారులు రాజ్యాంగపరిషత్సభ్యులు, అధికార,అనధికార ప్రముఖులుసహా షుమారు 800 మంది విందుకు హాజరు అయినారు

అతిథి లందరికి గవర్నర్ జనరల్ స్వాగతమిచ్చి, వారితో సంభాషణలు సలిపెను.

చైనాప్రధానిసన్నాహాలు

(1-వ పేజి తరువాయి)

యాంగ్‌ట్సీనది ఉత్తర తీరాన్నుండి పారిపోయే ప్రభుత్వసేనలు పంటెలను, రైల్వేమార్గమును ధ్వంసము చేసిపోవుచున్నారు. ప్రభుత్వ యుద్ధ విమానములు, ఫిరంగి నౌకలు కమ్యూనిస్టులు నదిదాటి రాకుండా గస్తీ తిరుగుచున్నవి.

ఎక్కడా యుద్ధము చేయకుండా, ఒక్క నాన్కింగ్ రక్షణకే ప్రభుత్వ సేనలు తమ దృష్టినంతా కేంద్రీకరించుచున్నవి.

మంత్రివర్గం ఒకగూల తర్జన భర్జనలలో ఉండగా, నాన్కింగ్‌కు ఎదురుగా అవతలగట్టునఉన్న ల్యూకౌనుండి లక్షల కొలది రక్షణార్థులు నదినిదాటి వారిపోవుచున్నారు.

ఫ్యూకౌ నగరం శేతాళలోకం వలెనున్నది. సైనికులుతప్ప పౌరులే-కవచ్చుట లేదు. నాన్కింగ్‌పై సూటిగా కమ్యూనిస్టు ఫిరంగులు కురియకుండా నిరోధించుటకే ఈ సైనికు లిక్కడ కేంద్రీకరింపబడిరట.

నాన్కింగ్-షాంఘైలమధ్య పెద్దగైల్వేకూలిమైన చుంకియాంగ్ వద్ద నదినిదాటుటకై కమ్యూనిస్టులు సమిగూడుచున్నారు.

కమ్యూనిస్టు లభ్యంతర పెట్టినప్పెంగ్ చావ్ సీన్ అనే అతనిని ప్రభుత్వము తన శాంతిదౌత్య సంఘమునుండి తొలగించి మిగతా 4 గురినీ ఉంచినది.

చూలా కాలము గా ముట్టడింపబడియున్న పూన్సీరాష్ట్ర రాజధాని తాయ్ యువాన్‌కు సంధి కుదుర్చవలసినదని అక్కడివారు జనరల్ పు చ్సో యీ (ప్రభుత్వసేనాని)కి ఒక ప్రార్థన పంపినట్లు తెలియుచున్నది. హ్యూయువాన్ రాష్ట్రంకూడా శాంతికై ప్రయత్నించుచున్నదట.

ప్రభుత్వం నిజంగా శాంతి కోరుట లేదని కమ్యూనిస్టు లనుమానపడుచున్నందున తమ హృదయపూర్వక శాంతి కాంక్షను ప్రదర్శించ వలసినదని అధ్యక్షుడు లిట్సంగ్ జెన్ నేడు కంట్రోల్ శాసనసభను కోరెను.

శాంతిదౌత్య సంఘంలో కేవలం ప్రభుత్వ ప్రతినిధులే కాక ప్రజా సంఘాల ప్రతినిధులను కూడా చేర్చుకొనుటకు వీలు కలిగింపబడవలెనని అతడు సూచించెను.

నాన్కింగ్‌కు ఉత్తరంగా 30 మైళ్ల దూరంలో ఉన్న చుచీనకు ఒక ప్రత్యేక శాంతిదౌత్య సంఘమును పంపి కమ్యూనిస్టులతో సంప్రదించి నాన్కింగ్‌ను ప్రత్యేక సంధిని ఏర్పాటు చేయవలెనని కొమింటాంగ్ సలహాసంఘము ఆలోచించుచున్నట్లు నిన్న ప్రకటింపబడినది.

నాన్కింగ్ కమ్యూనిస్టుల వశమైనచో తమ రాయబారివర్గమును దక్షిణమునకు మార్చుట అవసరమని బ్రిటిష్ ప్రభుత్వము ఆలోచించుచున్నదనీ, ఈ విషయమును అమెరికన్, ఫ్రెంచి, బ్రిటిష్ అధినివేశ రాయబార వర్గాలతోకూడ సంప్రదించుచున్నట్లు లండన్‌లో విదేశాంగ శాఖా ప్రతినిధి ఒకడు నిన్న చెప్పెను.

కాశ్మీర్‌నుండి కొండజాతుల నిర్గమనం

(1-వ పేజి తరువాయి)

పక్షముల సైనికక్షేణులకు తగినంత ఎండం కల్పించడానికి అగ్రస్థావరములను ఏవిధంగా మార్పు చేయవలెనో చర్చించిరి. ఈ చర్చాఫలితంగా ఉభయ సైనికాధికారులకు ఒక అంగీకారం కుదిరిందనీ, ఈ ఒప్పందాన్ని వీరు తమతమ ప్రభుత్వములకు నివేదించి వారి ఆమోదము బడయుదురనీ తెలియుచున్నది.

ఇండియా పాకిస్తాన్ సర్వ సేనానుల మధ్య ఇటీవల జరిగిన యుద్ధవిరమణ ఒడంబడికను అమలు జరుపుటలో ఇది మొదటి పెట్టు. ఇదేవిధంగా మేజర్ జనరల్ తిమ్మయ్య (ఇండియా), మేజర్ జనరల్ కాదీర్ అహ్మద్ (పాకిస్తాన్), జనవరి 28-తేదీన చకోటీలో సమావేశమగుదురు.

సైనిక వ్యాయామం

జలంధర్, జనవరి 26: తూర్పు పంజాబు సైనిక కార్యాలయం ఆధ్వర్యాన భారతీయ సైనికులు ఇక్కడ 15 దురోజులు వ్యాయామం జరిపిరి. సర్వసేనాని జనరల్ కే. ఎమ్. కరియప్ప, లెఫ్టినెంట్ జనరల్ తిమయ్య, మొదలైన ఉన్నత సైనికాధికారులుకూడా ఈ వ్యాయామంలో పాల్గొనిరి.

క్రికెట్ ప్రదర్శనం:

జన 29 నే సెలవు ప్రకటన

క్రికెట్ ప్రదర్శనం జరుగుచున్నందున జన 29 నే శని వారించారు ప్రభుత్వం [illegible] ప్రకటించినదనీ [illegible] నాడు కార్యాలయములు పనిచేయు [illegible]

బెవిన్ విధానంపై చర్చిల్ విమర్శ

(1-వ పేజి తరువాయి)

ప్రాధాన్యములపై చర్చను ప్రారంభించుచు వివరించెను.

అతనిపై తరువాత ప్రతిపక్ష నాయకుడు విన్‌స్టన్ చర్చిల్ మాట్లాడుచు ప్రభుత్వ విదేశాంగ వైఖరిని నిశితంగా విమర్శించెను బెవిన్‌కు, చర్చిల్‌కు తీవ్ర వాదోపవాదములు దెలలగెను.

బెవిన్ ఇల్లా అన్నాడు. "పాలస్తీనా తగాదాలో అరబ్బులపట్ల యూదులపట్ల భద్రతామండలి చేసిన తీర్మానములన్నింటినీ బ్రిటన్ సమర్థించినది. ఈ వైఖరిని ప్రభుత్వం ఏమాత్రమూ మార్చుకోదలచుకోలేదు.

మధ్యప్రాచ్యం బాల్కన్ ప్రాంతం వలె అంతరంగిక కల్లోలాలకు అంతర్జాతీయ పోటీలకు రంగస్థలంగా పరిణమించే ప్రమాదం ఉన్నది. ఈ ప్రమాదము నరికట్టుటకు, మనము అమెరికాతో కలసి విశ్వ ప్రయత్నము చేయుచున్నాము.

మనకు బడిన్నన్న కొన్ని ప్రదేశములను అభివృద్ధిచేయుటకు అమెరికా సర్వవిధాలా తోడ్పడగలదని ట్రూమన్ ఇటీవల చేసిన ప్రకటన నిజముగా హర్షింపదగినది. గ్రీసు, టర్కీ, పర్షియాలవంటి మధ్యప్రాచ్య ప్రదేశాలలో అమెరికన్ సహాయము ఎంతో అమూల్యమైన అభివృద్ధికి కారణమైనది. మనముకూడ ఈ అభివృద్ధికి దోహదకారకుల మైతిమి.

శక్తివంతమైన పాకిస్తాన్ ముస్లిం రాజ్యానికి మధ్యప్రాచ్యంలో చాల ఆసక్తి యున్నది. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఆసియా మహాసభకూడ అతి ప్రధానమైనదిగా ఎంచవలసి యున్నది. ఆసియా రాజ్యాలతో మనము స్నేహ సంబంధములను సుస్థిర పరచుకోగలము. అయితే ఆసియా అనగా బర్మానుండి టర్కీ, ఈజిప్టులవరకూ వ్యాపించి ఉన్నదని మనము గుర్తించుకోవలెను.

పాలస్తీనా సమస్యను సృష్టించినది ఈ ప్రభుత్వము కాదు. బాల్ఫోర్ పథకమే పాలస్తీనా సమస్యకు కారణము. ఒకే ఆశయం రెండు పక్షాలవారికి ఈ పథకము చూపెట్టినది. పాలస్తీనా అరబ్బులదేనని ఒప్పుచు, మరోవంక యూదుల కొరకు జాతీయ నివాసప్రదేశము నేర్పాటు చేసెదమని బాల్ఫోర్ పథకము ఆశ గొలిపినది. కాని పరిస్థితులు పక్వమై, మేము వచ్చునప్పటికి యూదులు జాతీయ నివాసమును గాక ప్రత్యేక యూదు రాజ్యమునే కోరుట మొదలు పెట్టిరి.

ఈ పరిణామముతో అరబ్ జాతీయవాదు సంఘర్షణ అనివార్యమైనది.

ఇజ్రాయిల్ రాజ్యము నేడు యథార్థమైనది. దీనిని పడగొట్టుటకు మనముప్రయత్నించియుండలేదు.

అరబ్బులలో పాలస్తీనా తమదేయను జాతీయభావం గాఢముగా బాధకుగాని యున్నది. ఈ [illegible] నిరోధించుచున్నది గత యుద్ధంలో అరబ్బులు మనకెంతో సాయమొనర్చిరి. సాయమొనర్చిన వారిని త్రోసివేయు ఆచారమును బ్రిటిష్ సైన్య మెప్పుడూ ఎరుగదు. 2 వేల ఫిఫ్త్ కండీ పాలస్తీనాలో నివసించుచున్న అరబ్బులు ఇప్పుడు తప్పకొని మరొకజాతికి స్థానము ఇచ్చుటకు అంగీకరింపగు."

కామన్సుసభలోని యూదు కార్మిక సభ్యుడు సిడ్నీ సిల్వర్‌మన్ లేచి "ఇజ్రాయిల్ అరబ్బులను పొమ్మనుటలేదు. వారక్కడే ఉండవలెనని కోరుచున్నది" అని అన్నాడు.

బెవిన్ ఇల్లా తిగుసు జవాబిచ్చెను.

"ఇప్పుడు పరిస్థితి ఏమనగా పే 5 లక్షల మంది అరబ్బులు పాలస్తీనాను వదలి రక్షణార్థులై తియసుతున్నారు. ఇది వారు తమంతతాము కోరి చేసినపనియే నంటారా?"

ఇజ్రాయిల్‌పై దండెత్తి కుట్టడించవలసినదని అరబ్ ప్రభుత్వములకు బ్రిటిష్ ప్రభుత్వము ఒత్తిడి ఇచ్చినదనే ఆరోపణను ఖండించుచు బెవిన్ ఇల్లా అన్నాడు.

"పాలస్తీనా విషయంలో కలుగదేశికో నడ్డని నే నెన్నోసార్లు అరబ్ ప్రభుత్వాలకు చెప్పితిని. కాని వారి క్రోధము యుద్ధముగా తప్ప మరొకరీతిగా పరిణమించ వీలులేనంత పెల్లు చేగిపోయి ఉన్నది."

పాలస్తీనాలో ఇటీవల జరిగిన సంఘటనలను వివరించుచు బెవిన్ ఇల్లా అన్నాడు.

"రాజీసంఘ మనునది స్థాపింపబడిన 11 రోజులలోనే యూదులు నీగెవ్ ప్రాంతంలో సాహసంగా దురాక్రమణ ప్రారంభించిరి. పైగా ట్రాన్స్‌జోర్డన్ యూదులతో తమకెలాగలెనని వారు మరొక ప్రార్థన నివాదమును చేసిరి. దీనితో మధ్యప్రాచ్యమంతటా శాంతిభద్రతలకు భంగంకలిగి పరిస్థితి ఏర్పడబోవుచున్నది.

మధ్యప్రాచ్యంలో అంతరంగికంగా శాంతిభద్రతలు స్థాపింపబడుట బ్రిటన్‌కు ప్రాణప్రధానమైన [illegible]

ఈ కాబోవు రెవుల్ మన సేనలు నిలిచి ఉండవలసినదే యూదులు [illegible] ఇప్పుడు చర్చలు జరుగుతున్నాయి.

ఇజ్రాయిల్‌కు బ్రిటన్ పరిగణన

అమెరికా, "మనమూ కలిసి ఇజ్రాయిల్ ఎడల ఒకే పంథా అనుసరించుదుము కలిసి తిరుగుదాము కాని ఒకనాడు హఠాత్తుగా అమెరికా మనకు చెప్పకుండానే ఇజ్రాయిల్‌ను పరిగణించినది, ఇజ్రాయిల్ పరిగణన విషయంలో రెండు అగ్రరాజ్యాలకు పోటీ వచ్చినది. రెండూ వెంటనే పరిగణించి వుండకపోయినచో సమస్యా పరిష్కారానికి సందర్భంకాకుండు.

పరిగణించిన రాజ్యాలు ఇజ్రాయిల్ రాజ్యాన్ని కాదు పరిగణించినది, ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని. బ్రిటన్ అట్లా చేయలేదు. చేయదు.

పరిగణనకు అనుకూలమైన సమయం కోసమై మనమింతవరకూ వేచిఉన్నాము. తొందరపడ్డ ఇదివరకే పరిగణించి ఉంటే కామన్వెల్తు అంతటా మనపై గుడ్డి ప్రాయం కలిగేది."

బెవిన్ ఈమాట అనగానే ఎవరో నవ్విరి. బెవిన్ అప్పటిలా అన్నాడు.

"ఆస్ట్రేలియా, న్యూజీలాండు, కెనడా, దక్షిణాఫ్రికా ఇవే కాదు కామన్వెల్తు అంటే.

ఇండియా అనే పేరును మీరెప్పుడైనా విన్నారా? ఇండియా కూడా కామన్వెల్తులో భాగమే. సింహళం, పాకిస్తాన్‌లు కూడా కామన్వెల్తు భాగాలే.

ఇప్పుడు ధోమ్మదీవిలో సర్వత్ర చర్చలు జరుగుచున్నవి. గనుక, మనము ఇజ్రాయిల్‌ను పరిగణించే అనుకూల సమయ మాసన్నమైనదని.

చర్చిల్ నిందారోపణ

పాలస్తీనా సమస్యను యాపత్తూ బెవిన్ భ్రష్టం చేసినాడని ప్రతిపక్ష నాయకుడు చర్చిల్ నిందించెను.

ఇజ్రాయిలీ ప్రభుత్వమును పరిగణించి తీరవలెనని, ఇక ఏమాత్రమూ ఆలస్యం చేయ వీలులేదని చర్చిల్ ఉద్ఘాటించెను.

పాలస్తీనాలో బ్రిటిష్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిమూలంగా బోలెడు నష్టం వచ్చినదనీ, అనేకులు బ్రిటిష్‌వారు కనిపోయిరనీ, అన్నిరకాల అవమానం బ్రిటన్‌కు చుట్టుకొన్నదనీ చెప్పుచు "మనం పాలస్తీనాను భ్రష్టుచేశాము. కాని ఈ సమస్య మనని ఎంతో వదలదు." అన్నాడు.

ఇజ్రాయిల్‌ను పరిగణించుటకు, ఇంకా నీషియా రిపబ్లిక్‌ను పరిగణించుటకు ఎక్కడా పోలికలేదని అంటూ, "ఇజ్రాయిల్‌కు మించి సంస్కృతీభావము, జనబాహుళ్యమైన సైన్యముఉన్నవి." అని చర్చిల్ చెప్పెను.

ట్రాన్స్‌జోర్డన్‌తో చేయుచున్న సంధిని పొటించవలసినదేనని ఒప్పుకొనుచు చర్చిల్ ఇల్లా అన్నాడు.

"భారతి సంస్థానాలను ముఖ్యంగా హైదరాబాదు నవాబును నమ్మకద్రోహం చేసినట్టుగా ట్రాన్స్‌జోర్డన్ బ్రిటన్ మోసపుచ్చదని నిశ్చయించుచున్నాము."

యూదులు పడగట్టిన బ్రిటిష్ విధానాల ప్రసక్తి తెచ్చి "మన విధానం విమానాలనుపంపటం శుద్ధ తెలివితక్కువ. అనవసరం" అని చర్చిల్ విమర్శించెను.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 27:

వేరుసెనగ: (531 పౌ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు) మెషీన్ (సేల్సుటాక్సుతో సహా) బజారు (కొత్తది) రు. 150-8-0, 151-0-0

వేరుసెనగనూనె. ఎక్సుపెల్లర్ (టాల్‌కోల్) (సేల్సుటాక్సుతోసహా) రు. 323-0-0

ఆముదం బజారుజెలికరి ఎక్సుపెలర్ ఇంగ్లీషుకాంతి 500 పౌండులు గలది రు. 340, 345

టెంకాయనూనె (39 పౌండు గల డబ్బా) రు. 83-8-9 88-12-9

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు మదరాసు 1-కి ఎక్సుడ్డు బొమ్మ సేల్సుటాక్సుతో సహా రు 75-4-0 పెట్టు బంగారు తులం 117-8-0 తూకబంగారం 115-12-0 సీమవెండి తులం 100-కి (రెడి) 183-0-0 వంకి తులం 1-13-6

పంచదార

"కాన్పూరు"(2అందము) రు. 89, 93-0-0

న్యూయార్కు దూది

న్యూయార్కు, జన: 8 24:

మార్చి 32.69/32.71 మే 32.48/32.48 జూలై 31.14/31.45 అక్టోబరు 28.59/28.69 డిశంబరు 28.47/నా. మార్చ

GOVERNMENT OF INDIA

DISPOSALS

1949-వ సంవత్సరము ఫిబ్రవరినెలకు వేలం ప్రోగ్రాము దిగువ చూపబడినది. వేరువిధముగ తెలిపినవి తప్ప, అన్ని వేలములు ఉదయం 10 గంటలకు ప్రారంభింపబడును.

సీరియల్ నెంబరు	తేది	స్థలము	స్టోరుల వివరము	వేలముదారుని పేరు
1.	8-2-49	మెడికల్ స్టోర్స్ డిపో. మద్రాసు.	మిగిలిపోయిన సల్ఫ్యూరిక్ ఆసిడ్, హైడ్రోక్లోరిక్ ఆసిడ్, ఓలియం అయోడిసాటం	మెసర్సు చారి అండు కో. మదరాసు.
2.	8-2-49 (2 P.M.)	స్టేషన్ సప్లయి డిపో. ట్రాన్సిట్ కాంటు జార్జి. మద్రాసు.	మిగిలిపోయిన 1 మణుగు నైజు గోనె సంచులు, ఆంటిమన్క్విడో క్రీమ్.	మెసర్సు చారి అండు కో. మదరాసు.
3.	9-2-49	పటుల్లో రోడ్, గోడవున్. మౌంట్ రోడ్, మద్రాసు.	మిగిలిపోయిన స్టీరింగ్ గేర్ ఆయిల్, అమెరికన్ గ్రేడ్ 2 స్లాసులు-కాపర్ వ్యూజులు.	మెసర్సు చారి అండు కో. మదరాసు.
4.	9-2-49 (2 P.M.)	పి. దబ్ల్యు. వర్క్షాపు అండు స్టోర్సు, వాషర్‌మన్‌పేట, మద్రాసు.	మిగిలిపోయిన స్పెషల్ చక్స్, రట్టర్సుకు మంత్రి ల్సు, ఉరెల్లు, ఫిక్చర్సు డ్రాటెట్లు, ఎక్స్పాండింగ్ మెటీరియల్సు	మెసర్సు చారి అండు కో. మదరాసు.
5.	10-2-49	86, సప్లయి పాయింట్. (లేట్ ఆర్. ఎస్. డి. ఆవడి.)	మిగిలిపోయిన 1, 2 మణుగు నైజుల గోనె సంచులు, కొయ్య ఫ్లాంకులు, జార్సు వగైరా	మెసర్సు చారి అండు కో. మదరాసు.
6.	10-2-49 (2 P.M.)	స్టేషను సప్లయి డిపో. ఆవడి.	మిగిలిపోయిన 2 మణుగుల నైజు గోనె సంచులు, వివిధ నైజుల క్రేప్ సంచులు, ఆంటి మన్క్విడో క్రీమ, ఫ్లైకాచర్చు, కాస్టిక్ సోడా, 1 మణుగు నైజు (దాగు చేయదగిన) సంచులు	మెసర్సు చారి అండు కో. మదరాసు
7.	11-2-49 12-2-49	శాల్వేజి సబ్ డిపో, ఆవడి.	శాల్వేజి మామూలు శాల్వేజి అయిటములు.	మెసర్సు గ్యారి అండు కో. మదరాసు.
8.	16-2-49	స్టేషన్ సప్లయి డిపో. కోయంబత్తూరు.	మిగిలిపోయిన గోనె సంచులు, ఇనాంక్లెస్లైట్ బల్బులు. అన్నిరకముల టేపులు. టీచెస్టులు, ఫ్లాట్ & కాయిర్ సంచులు, కార్టర్సు, ఖాళీ సీసాలు. ఫ్లూకులు.	మెసర్సు చారి అండు కో. మద్రాసు.
			మిగిలిపోయిన ఇన్‌కెన్డిసెంట్ బల్బులు (స్టాక్ కోయంబత్తూరు బిరిటకి హాస్పిటల్‌వద్ద గలదు.)	
9.	17-2-49 (3 P.M.)	కొచ్చిన్ పోర్టు, విల్లింగ్టన్ ఐలండు. కొచ్చిన్.	మిగిలిపోయిన బ్రాస్ పైపులు, కాపర్ రోవ్వు (చిన్న వాషర్లు). బ్రాస్ స్క్రూలు, ఎం. ఎస్. స్క్రూలు, రబ్బర్ హోస్ జాయింటింగులు. జి.ఐ. ఆయిల్ టాంకు.	మెసర్సు మద్రే అండు కో. మదరాసు
			మిగిలిపోయిన కాన్వాసు 27" & 36" 1000 గజములు స్టాకులు (కొచ్చిన్ లో మెసర్సు బ్రిటన్ & కోలో గలవు)	
10.	18-2-49	సప్లయి సబ్ డిపో, కొచ్చిన్.	మిగిలిపోయిన 2 మణుగుల నైజు గోనె సంచులు.	మెసర్సు మద్రే అండు కో. మదరాసు.
11.	18-2-49	ఆర్. ఐ ఎఫ్. బేసు. కొచ్చిన్.	మిగిలిపోయిన వైర్ రోవ్ చుట్టలు, జూట్ కాన్వాస్, ఆర్. ఎస్. బైట్ వగైరా ఆర్టిస్ పోర్టబుల్ సిగ్నలింగ్ లాంతర్లు & ఇతర సామాను	మెసర్సు మద్రే అండు కో. మదరాసు.
12.	22-2-49	శాల్వేజి సబ్ డిపో. బెంగుళూరు.	శాల్వేజి మామూలు శాల్వేజి అయిటములు.	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం. బెంగుళూరు.
13.	23-2-49	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాము. షో రూమ్, 15-ఎఫ్, సెంట్ మార్క్సు రోడ్. బెంగుళూరు.	మిగిలిపోయిన ఫ్లైకాచర్లు (స్టాకు బెంగుళూరు ఎస్. ఎస్. డి., వద్ద వున్నవి) ఇన్‌కెన్డిసెంట్ బల్బులు. స్పార్క్ ప్లగ్సు (స్టాకు బెంగుళూరు డి.ఓ. ఎల్. వద్ద వున్నది.)	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం బెంగుళూరు
14.	23-2-49 (2 P.M.)	మైసూరు లాంపు వర్క్సు లిమిటెడ్, ఓల్డు తుంకూర్ రోడ్, బెంగుళూరు.	మిగిలిపోయిన ఎలక్ట్రిక్ ఫర్నేసులు, ఇతర పరికరములు.	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం బెంగుళూరు.

నోటు: 1. వేలమునకు రెండురోజులు ముందుగా స్థలమునద్ద సరుకులు పరీక్షించుకొనవచ్చును.

2. మిగతవివరములకు ఆగూ వేలముదారులకు వ్రాయుడు.

రీజియనల్ కమీషనర్ (డిస్పోజల్సు)

యునైటెడ్ యిండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, G. T. Madras.

ఆనవసరవ్యాజ్యాల నిరోధంబిల్లు

మదరాసు అసెంబ్లీఆమోదం

చెన్నపట్నం, జనవరి 27: మదరాసు అసెంబ్లీ సభ యీనాళ ఉదయం స్పీకరు శ్రీ జే. శివషణ్ముగం పిళ్లెగారి అధ్యక్షతను సమావేశమైనపుడు ప్రశ్నోత్తరాల అనంతరం అనవసరవ్యాజ్యాలనిరోధం బిల్లుగూర్చి చర్చ సాగినది.

ఈ బిల్లును మంత్రి శ్రీ మాధవమీనన్ గారు నిన్న అసెంబ్లీ సమావేశం సేటికి వాయిదా పడేముందు ప్రతిపాదించి యుండిరి.

చెన్నలకంటి రాఘవయ్యగారు మాట్లాడుతూ కొందరు వ్యక్తులు సరియైన వ్యాజ్యకారణములు లేకనే కోర్టులందు పాపర్ వ్యాజ్యాలు దాఖలుచేస్తూ అవి త్రోసివేయబడినను తిరిగి అపీలుచేయుటయు, ఊరక తరుచూ వ్యాజ్యాలను పొడిగించుచుండుటయు జరుగుచున్నట్లును వానివల్ల కోర్టులకు దుబారాఖర్చు తీసులు చున్నదనియు ఆకారణమున యీ అనవసర వ్యాజ్యాలు ఆపుచేయుట కొక శాసనము చేయుట అవసరమని మంత్రిగారు బిల్లును ప్రతిపాదించినపుడు చెప్పినారు. పౌరులపక్షమున శాసనంవల్ల యీ రీతిగా బంధించుట న్యాయము కాదనియు, దావాలు దాఖలు చేయుటకు హైకోర్టు జిల్లాకోర్టుల అనుమతి ముందుగా బడయవలెనను మరతును మానివేయవలెననియు చెప్పిరి. అనవసరవ్యాజ్యాలు దాఖలుచేసే కక్షిదారు లెవరో తెలుసుకోవడం కష్టం కాదనియు కొన్నిమారులు అట్టి కక్షిదారుల మీద నష్టపరిహారము విధించి వారు వాటిని చెల్లించకపోయే పక్షంలో ఆ పైని వారు దాఖలుచేసే వ్యాజ్యాలను తీసుకొనకపోచ్చునని.

ఈవిధమైన అనవసర వ్యాజ్యాలు దాఖలుకావడం విస్తారముగాలేదనియు అందువల్ల యీశాసనం అవశ్యకము కాదనియు కూడా పలికిరి.

సతీసాహెబుగారు తాను బిల్లును మనఃపూర్వకముగా ఆమోదిస్తున్నట్లు నుడివిరి. ప్రతిజిల్లాలో కొందరు వ్యక్తులు అనవసర వ్యాజ్యాలు దాఖలు చేసి ప్రతివాదులకు నష్టము కలుగచేస్తూ యుండుట విశేషముగా తప్పక జరుగుచునే యున్నసంగతి అందరికీ తెలిసిన విషయమేయనియు అట్టి దానిని నివారించుటకు ఈశాసనము ముఖ్యముగా కావలసియున్నదనియు పలికిరి.

శ్రీ కే. భాష్యంగారు బిల్లులో కొన్ని మార్పులు అవసరమనిరి. బేగం అమీరుద్దీన్ గారు బిల్లును బలపరచిరి.

మంత్రి సమాధానం

మంత్రి మాధవమీనన్ గారు విమర్శలకు ప్రత్యుత్తర మొసగుచు యీ బిల్లు శాసనమైనపుడు దేనిమనిషియైన వ్యాజ్యాలను దాఖలు చేయదలిస్తే వారు ముందుగా జిల్లా కోర్టు లేక హైకోర్టు అనుమతి పొందవలసి యుండునని శ్రీ రాఘవయ్యగారు తలచుట బిల్లును అపార్థము చేసుకొనడమే యగుననియు, మతి చెడినవారు అనవసరమైన వ్యాజ్యాలను దాఖలు చేయకుండా నుండునట్లు చేయుటకే ఈ అనుమతి మరతు నుంచబడినదనియు చెప్పిరి. ఈ శాసనమువల్ల విశేషప్రయోజన మేమియుండదని ఏదో శాసనం చేయాలని యీ బిల్లు తేబడియున్నదని శ్రీ భాష్యంగారు చెప్పుటవల్ల వారు ఊరక ప్రతిఘటన కోసరమే ప్రతిఘటిస్తున్నట్లు అర్థంచేసుకోవలసి యున్నదని మంత్రిగారు నుడివిరి.

అంతటితో బిల్లు క్లాజు వారిగా ఆమోదింపబడి శాసనముగా కూడా ఆమోదింపబడెను.

పిదప శ్రీ మాధవ మీనన్ గారు దేవాలయ ప్రవేశ సవరణబిల్లు విషయంలో శ్రీ వైద్యనాథ య్యర్ గారు సరియైన కొన్ని సవరణలను సూచించి యున్నందున బిల్లును తిరిగి రచించవలసి యున్నదనియు అందువల్ల బిల్లును తానిపుడు ప్రతిపాదింపదలచలేదనియు పలికిరి.

పంచదార ఫాక్టరీల కంట్రోలు బిల్లును మంత్రి మాధవ మీనన్ గారు తర్వాత ప్రతిపాదించిరి. ఫాక్టరీలో చెరుకు సరిగా తూచుట, ఉత్పత్తిదారులకు వారి చెరుకునకు సరియైన బిల్లు పంపించుటమున్నగు వ్యవహారములను సాగించుటకు ప్రభుత్వాని కిపుడు తగిన అధికారములు లేవనియు యీ బిల్లు మూలమున ప్రభుత్వము అట్టి అధికారములను తీసుకొనదలస్తున్నదనియు చెప్పి బిల్లును సెలెక్టు కమిటీ ఆలోచనకై ప్రతిపాదిస్తున్నట్లు నుడివిరి.

బాచలర్ గారు మాట్లాడుచూ చెరుకు ధరను నిర్ణయించుటకు మాత్రమే పూనుకొని పరిశ్రమతో అనవసరముగా జోక్యం కలుగజేసుకొనరాదని చెప్పి బిల్లును ప్రతిఘటించిరి.

శ్రీ ఏ. వైద్యనాథయ్యర్ గారు చక్కెర ఫాక్టరీల కంట్రోలు నిమిత్తం యీ బిల్లు వల్ల ప్రభుత్వం విశేషాధికారములను తీసుకొంటున్నదనియు ప్రభుత్వం ఎంత మంచిదైననూ అనేక యేండ్లుగా నుంటున్న ఫాక్టరీయొక్క లైసెన్సును సస్పెండు చేయుటకుగాని రద్దుచేయుటకుగాని అధికారముండుట సమంజసము కాదనిరి.

[illegible] 4 తే గంటవరకు వాయిదా వేయ[illegible]

మదరాసు భూముల అభివృద్ధి స్కీములబిల్లు

చెన్నపట్నం, జనవరి 27: మద్రాసు శాసన సభలో నేడు ప్రశ్నల కాలానంతరం శ్రీ వి. ఐ. మునుస్వామిపిళ్లగారు మదరాసు భూముల అభివృద్ధి స్కీముల (పొలాల పంటలు ప్రవాహములవల్ల నాశం కాకుండా ఉన్నతమైన కట్టలను నిర్మించుట) బిల్లును బలపరచుచూ ప్రసంగించిరి. నీటి ప్రవాహములవల్ల పొలాలు ఇసుక రాళ్లు మున్నగువాటితో పూడిపోకుండను పొలాలయొక్క సారవంతమైన మన్ను నీటిలో కొట్టుకొని పోకుండాను చేయుటకు యీబిల్లును తెచ్చినందుకు కృతజ్ఞతను తెలిపిరి.

శ్రీ వి. అనంతాచారి శ్రీ కల్లూరి సుబ్బరావుగార్లుకూడా యీబిల్లుగూలమున రాయలసీమకు చాలా మేలు కలుగుననిరి.

చిన్న కాటేజీయార్ గారు పొలాలకు గట్టు వేయుటకును, కాలవలు త్రవ్వుటకును అత్యావశ్యకమును స్వల్ప వాయిదాలుగా వసూలుచేయుటకు ఏర్పాటుచేయవలెననిరి.

శ్రీ నిన్నర్తి వంకటసుబ్బయ్యగారు రాయలసీమలో ఇనుపనులు నిర్వహించే బదులు యిక యీగట్టులను నిర్మించే పనులను ప్రభుత్వము చేపట్టవచ్చునని సూచించిరి. బిజాపూరులో జరుపబడుచున్న ఈ స్కీము ఫలితము పూర్తిగా తెలిసేవరకు మనప్రభుత్వము ఈ విషయమై తొందరపడకుండా స్థానికవ్యవసాయదార్ల సలహా తీసుకొని యీపని జరుపుట మంచిదనిరి.

శ్రీ వైద్యనాథయ్యర్ గారు యీ బిల్లు శాసనం చేయుట అనవసరమనిరి. కాంటూర్ గట్టులు నిర్మించే స్కీము ఫలితములు సరిగా తెలియకముం[illegible] యీ వ్యవహారమును పూనుట తగదనియు, మన రాజధానిలో వ్యవసాయదార్లెవరూ యీ పద్ధతి లేకపోవుటవల్ల నష్టపడుచున్నట్లు ఖిర్యాదులు చేయకున్నపుడు ప్రభుత్వము యీ శాసనమును ఎందుకు గావించవలెనో తనకు అర్థమగుట లేదనియు దానిని మంత్రిగారు మానుకోవలెననియు కోరిరి.

శ్రీ బాలైగౌండర్ గారు యీ బిల్లు ప్రయోజనము ఒక రాయలసీమకే నుండునట్లు కాకుండా నీలగిరీలకు కూడా వర్తింపచేయవలెననిరి. కాంటూర్ గట్టుల కాలవలు త్రవ్వుటకు పట్టేవ్యయమును పేదవైతులమీద వేయకుండా ప్రభుత్వం వారే భరించవలెనని కోరిరి.

శ్రీ డి. వి. రామస్వామిగారు కాంటూర్ గట్లు నిర్మించుటవల్ల విశేష ప్రయోజనము తప్పక కలదనియు అందువల్ల యీ బిల్లు చాలా అవసరమైన బిల్లని యు చెప్పి దానిని బలపరచిరి.

శ్రీ యస్. యస్. వరదాచారిగారు బిల్లుకు మనఃపూర్వముగా ఆమోదిస్తూ బిల్లు చాలా ప్రయోజనకరమైనదనిరి. ఈ వ్యవహారమునకు అత్యావశ్యకమైన ఖర్చును ప్రభుత్వమే భరించవలసివచ్చిననూ దానిని ప్రభుత్వము భరించి యీ స్కీము వల్ల మంచి ఫలితములు కలుగజేయవలెనని కోరిరి.

మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు కాంటూర్ గట్లు నిర్మించే పద్ధతి అన్ని దేశాలలో అమలు జరుపబడుచున్నదేనియు దానివల్ల విశేష ప్రయోజనము తప్పకున్నదనియు యీపని నిరుపయోగమైనదని తలచుట పొరపాటని నుడివిరి.

శ్రీ వి. రాఘవయ్యగారు భూముల అభివృద్ధి స్కీములేవో బిల్లులో సరి మర్మగా తెలుపబడలేదనిరి.

హోజిహుసేన్, శ్రీ రొక్కం రామమూర్తి, శ్రీ రాయప్పగార్లు బిల్లును బలపరుస్తూ బిల్లువల్ల రైతులకు చాలా ప్రయోజనముకలుగుననిరి.

మంత్రి జవాబు

మంత్రి మాధవమీనన్ గారు విమర్శలకు బదులు చెప్పుతూ శ్రీ వైద్యనాథయ్యర్ యీ బిల్లు అనావశ్యకమనియు, మాని వేయవలెననియు గావించిన సూచనతప్ప, తతిమ సభ్యులందరూ యీ బిల్లును బలపరచినందుకు సంతోషమును తెలిపిరి.

శ్రీ వైద్యనాథయ్యర్ చేసిన విమర్శలకు చాలవరకు శ్రీ వరదాచారిగారే బదులు చెప్పినారనిరి. శ్రీ వైద్యనాథయ్యర్ గారు యీ బిల్లు అనవసరముగా తేబడినట్లు చెప్పినారు. ఆయన బహుశా బిల్లును సరిగా చదువక యీ అభిప్రాయము వెలిబుచ్చినారేమోయని తనకు సందేహముగ నున్నదనిరి. రాయలసీమలో క్షామనివారణకు చాలా ధనము తివిరేవుకు వ్యయపరుచునట్లని చెప్పుచున్నందున ఆ బిల్లులలో క్షామము సంభవించకుండా చేసేందుకు శాశ్వతమైనపని జరుపుటకే యీ బిల్లు తలపెట్టుచున్నదికాని వేరుకాదనిరి. రాయలసీమలో అనేకచోట్లలో నీటిప్రవాహాలవల్ల భూములు నిస్సారమైపోవుట విశేషముగా జరుగుచున్నందున అక్కడ యీ పద్ధతి అమలుపరుచుటవల్ల తప్పక చాలా ప్రయోజనకరమగును కావున యీ బిల్లును ప్రభుత్వం శాసనము చేయ తలపెట్టియున్నదనిరి.

ఆపైని బిల్లును సెలెక్టుకమిటీ ఆలోచనకు నివేదించుటకు సభవారు ఆమోదమొసగిరి.

రాజకీయ వేత్త మాట్లాడలేకపోయెను

ఒక రాజకీయవేత్త మాట్లాడలేక పోయాడంటే రాజకీయాల్లో లేనివారికి నవ్వు వస్తుంది. ఇటీవలనే ప్రయాణ బడలికవల్ల ఒక ప్రధాన రాజకీయవేత్త మీటింగులో పెద్దగా మాట్లాడలేక పోయాడు. గొంతు నొప్పికి ప్రథమ చికిత్సగా శాంటేపేస్టిల్స్‌ను చాలామంది వెంట తీసుకొని పోతారు. ఈయన కూడా అలాగే చేశారు. ఒక గంట సేపు విశ్రాంతి గొని శాంటేపేస్టిల్స్‌ను పుచ్చుకొనుటవల్ల కంఠం సాఫీగా వచ్చి ఆయన అత్యుత్తమమగు ఉపన్యాసాన్ని యిచ్చారు. మీరు రాజకీయవేత్తలు కాకపోయినను, శాంటేపేస్టిల్సును జ్ఞప్తియుంచుకొనుట మంచిది. ఇవి గొంతునొప్పికి త్వరగా నమ్మకముగా పనిచేయును. రుచికరమగు ఈ మందుబిళ్లలు కౌంట్రీ & కంపెనీ లిమిటెడ్, యార్క్, ఇంగ్లండు వారిచే తయారుచేయబడినవి. గొంతు పొడియారుట, గొంతునొప్పి, ప్రథమదశలోని దగ్గు జలుబులను నివారించుటలో ఇవి ప్రపంచప్రఖ్యాతినందినవి. అన్ని మంచి దుకాణములలో దొరకును.

డబ్బా 1-కి రు 1/-

R. N. 2091

టెండరు నోటీసులు

కాకినాడపోర్టు ఆఫీసరు, కాకినాడ

మద్రాసురాష్ట్రము, తూర్పుగోదావరిజిల్లా, కాకినాడపోర్టులో యిప్పుడున్న డిప్పర్ డ్రెడ్జర్ 'గౌతమి' కొని తీసుకొని పోవుటకు 28-2-1949 లోగా సీలువేసిన టెండర్లు దిగువ సంతకముదారునే తీసుకొనబడును.

ఈ డ్రెడ్జరు 1928 లో కొనబడినది. దాని కొలతలు 94' × 26' × 7'. అది యునైటెడ్ కింగ్‌డంలోని మెసర్సు లోబ్‌నిట్జు అండ్ కంపెనీవారిచే నిర్మింపబడినది. రు 1/- నగదుగా మాత్రమే చెల్లించి తూర్పుగోదావరి జిల్లా, కాకినాడపోర్టు ఆఫీసరుగారివద్దనుండి, మిగతా వివరములు అనుమతిపుస్తకములు పొందవచ్చును.

పోర్టు ఆఫీసరు.

కుష్ఠు ★ బొల్లి
మా నూతన కేటలాగు
ఉచితము!
రెడ్డి & కో., (రిజిస్టర్డు)
గోపాలపురం. (తూ. గో. జిల్లా)
వయా, తణుకు.





ఎందుకంటే అది చర్మాన్ని మృదువుగా వుంచి మంచి వాసనగాభ్రంటుంది. సురుగు బాగా వచ్చును. పోడిమిగూడ.

పరిపూర్ణమైన సంతృప్తికి

ప్రిఫెక్టు టాయిలెట్ సబ్బు

మోడిసోప్ వర్క్సు, మోడినగర్, యు. పి.



క్రొత్తగా వచ్చినవి.

వాచ్ డీలర్లకు, రిపేరర్లకు

గడియారములు, సామానులు

మా క్రొత్త క్యాటలాగుకు వ్రాయండి.
జాబులు యింగ్లీషులోనే వ్రాయవలెను.

THE RAJKAMAL WATCH CO,
P O. Box No. 3031, Bombay 3

అమోఘ ప్రేమైకనిధానము

అరుణ స్త్రీలకు వరప్రసాదం వంటిది. ఇది స్త్రీలకు కలిగే ఋతుసంబంధవ్యాధులన్నిటిని పారద్రోలి జీవనమునకు ఆనందమును, మాధుర్యమును, సౌందర్యమునుచేకూర్చును

పండిత డి గోపాలాచార్యులవారి

అరుణా

గర్భాశయ రోగనివారిణి

అయుర్వేదాశ్రమం లిమిటెడ్ మదరాసు 17



మొక్కజొన్న శరీరమునకు వేడిమి నిచ్చేటటువంటిదా?

మొక్కజొన్నయొక్క పొట్టు ప్రేగులను శుద్ధపరచుటకు పనికివచ్చి, ఇంతేకాకుండ మొక్కజొన్నలో కార్బోహైడ్రేట్లు సమృద్ధిగానున్నవి ఈకార్బోహైడ్రేట్లు శరీరమునకు త్వరితముగా వేడిమి (శక్తి)నిచ్చును. అయితే కార్బోహైడ్రేట్లు అతి త్వరగా మండిపోయి, క్రొవ్వు పదార్థములు ఇచ్చేటట్లు చాలకాలముండే శక్తిని ఇవ్వదు. మరియు ఆరోగ్యమునిచ్చే విటమినులు గ్రహింపబడుటకు క్రొవ్వు పదార్థములు చేసేటట్లు ఇవి సహాయపడవు. ఎంత పోషకకరమైనప్పటికి ఒక్క ఆహారపదార్థము తనంతటతానే సరిపోదని ఇది జ్ఞాపకపరచుచున్నది. మానవ శరీరమునకు సరియైన ఆహారము అవసరము. ఈ సరియైన ఆహారములో కార్బోహైడ్రేట్లు మరియు క్రొవ్వు పదార్థములే కాకుండ ధాన్యములలోను, పప్పులలోను, పాలలోను, గింజలలోను, గుడ్లలోను, చేపలలోను, మాంసములలోను, కూరగాయలలోను మరియు పండ్లలోను అగుపడు ప్రోటీన్లు, విటమినులు మరియు లోహాదులుకూడ చేరియుండవలెను. చాలమంచి క్రొవ్వు పదార్థములలో డాల్డా ఒక్కటి. పరిశోకనూనెలతో తయారుచేయబడుటచే ఇది పోషకమైనది. మరి సులభముగా జీర్ణమగునది.

డాల్డాను ఆహారమని చెప్పవచ్చునా?

ఉచిత సలహాకొరకు ఇవ్వాలో — లేక ఏలోపైనను వ్రాయండి

ది డాల్డా

అడ్వైసరీ సర్వీస్

పోస్టు బాక్సు నంబరు 359, బొంబాయి

HVM. 90-193 TL